# బృందావనంలో.. రాజకీయ రాగాలాపన..!

**(మొదటి పేజీ తరువాయి ) :** మంత్రాలయం నియోజకవర్గంలో మూడు మండలాలైన కోసిగి, కౌతాళం, మంత్రాలయంలు తుంగభద్ర నదీ తీర ప్రాంతానికి ఆనుకుని ఉన్నాయి. కర్ణాటక రాష్ట్రానికి కూడా ఈ మూడు మండలాలు దగ్గరగా ఉండటంతో వ్యాపార లావాదేవీలు ఎక్కువగా జరుగుతాయి. ఇక్కడి ప్రజలకు కర్ణాటక తోనే ఎక్కువ సంబందాలుంటాయి. అక్కడే బంధువర్గం ఉంటుంది. ఇక పెద్దకడబూరు మాత్రం ఆదోనికి అతి సమీపంగా ఉండడంతో ఎక్కువ మంది ప్రతి పనికి ఆదోనికి వెళ్తుంటారు..

**నియోజకవర్గ స్వభావం:** వ్యవసాయమే ఆధారంగా ఈ ప్రాంత ప్రజలు జీవిస్తున్నారు. ఈ నియోజక వర్గంలో గ్రామ పంచాయితీలు 72, మేజరు పంచాయితీలు 4, ఎంటిపిటిసీలు 76 ఉన్నాయి. ఈ నియోజకవర్గంలోని మంత్రాలయం పరిధిలో తుంగభద్ర, కోసిగి ప్రాంతాల్లో రైలు స్టేషన్ ఉండడంతో పలు ప్రాంతాలకు రైలు సౌకర్యం ఉంది. తుంగభద్ర నుండి షిర్డి, షోలాపూర్, ముంబాయి, చెన్నైలకు రైల్వే సౌకర్యాలు ఉన్నందువల్ల ఈ ప్రాంత ప్రజలు ఎక్కువగా వ్యాపార వ్యవహారాలు నిర్వహిస్తుంటారు. మంత్రాలయ మండల పరిధిలోని మాధవరం వద్ద తుంగభద్రనదిపై కర్ణాటక అనుసంధానం చేస్తు వంతెన నిర్మించడంతో కన్నడీలతో సత్సంబందాలు పెంచుకున్నారు. అలాగే కోసిగి మండల పరిదిలోని అగసనూరు వద్ద తుంగభద్ర నదిపై ఆర్డీయస్ ఆనకట్టను నిర్మించి ఇరు ప్రాంతాలకు సాగునీరును పారించుకుంటున్నారు.. ఇకపోతే పరిశ్రమలు గురించి.. తుంగభద్ర గ్రామంలో ఏర్పాటు చేసిన ఐటిసి ఫ్యాక్టరీ, స్లీపర్ ఫ్యాక్టరీ మినహా చెప్పుకోదగ్గ పరిశ్రమలు లేవు. ఐటిసి ఫ్యాక్టరీ అంతంత మాత్రంగానే నడుస్తోంది. ఇక్కడి ప్రజలకు తుంగభద్ర నదీ పారుతుండడంతో వ్యవసాయం చేసేందుకు రైతులు ఎక్కవశాతం మొగ్గుచూపుతున్నారు. వరి, వేరుశనగ, ప్రొద్దుతిరుగుడు, వంటి పంటలు ఎక్కువ పండిస్తారు. ఈ ప్రాంతంలో గురురాఘవేంద్ర ఎత్తిపోతల పథకం ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా ఐదు రిజర్వాయర్ల నిర్మాణం ప్రారంభించగా కోసిగి మండలంలో అన్నీ పూర్తి చేశారు. వీటి ద్వారా కూడా రైతులకు సాగు నీరు అంతంత మాత్రంగానే అందుతుంది. కాగా పులికనుమ ప్రాజెక్టులో భాగంగా రిజర్వాయర్‌ను రూ.285 కోట్లతో నిర్మించారు.. ఈ పులికనుమ ద్వారా సుమారు 26వేల ఎకరాలకు సాగునీరు అందుతుంది.. అయితే ఇటీవల ఈ రిజర్వాయర్ ద్వారా కోసిగికి సాగు, తాగు నీరు అందించే దిశగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేత ఉత్తర్వులు జారీ చేయించుకున్నారు..దీంతో ఈ రిజర్వాయర్ నుండి ఎత్తిపోతల పథకం ద్వారా కోసిగి ప్రాంతానికి సాగు, తాగు నీరు అందేంచేందుకు ముమ్మర చర్యలు తీసుకోవడం జరిగింది.. ఇందులో భాగంగానే పులికనుమ పైపు లైనుల నుండి కోసిగి శివారులో ఉంటున్న భూగేని చెరువులోకి నీరు పారించి అక్కడే ఫిల్టర్ బెడ్ల ద్వారా నీటిని శుద్ధి చేయించి కోసిగి వాసులకు తాగునీరు అందించేందుకు ఏర్పాట్లు సాగుతున్నాయి.. ముఖ్యంగా ఈ నియోజకవర్గం కర్ణాటక రాష్ట్రానికి అతి సమీపంగా ఉండడంతో కోసిగి, కౌతాళం, మంత్రాలయంలలో ప్రజలు ఎక్కువగా కన్నడ భాషను మాట్లాడుతారు. కానీ కోసిగి మండలం రాష్ట్రంలోనే అక్షరాస్యతలో అత్యంత వెనకబడిన ప్రాంతంగా గుర్తింపుపొందింది. ఈ నాలుగు మండలాల్లో వాల్మీకుల ఓట్లు అధికంగా ఉన్నాయి. ఈ నియోజకవర్గంలో కౌతాళం మండలంలో పుణ్యక్షేత్రాలైనా ఉరుకుంద నరసింహస్వామి, ఖాదర్‌లింగా దర్గా, బుడుములదొడ్డి ఆంజినేయస్వామి, మంత్రాలయంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ రాఘవేంద్రస్వామి, పెద్దకడబూరు మండలంలోని తారాపురం గిడ్డా ఆంజినేయస్వామి, కోసిగిలోని శ్రీ రేణుక యల్లమ్మ దేవాలయాలు ఉండడంతో భక్తులు మన రాష్ట్రం నుండే కాక కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు ప్రాంతాలనుండి భక్తులు ఇక్కడికి అధికంగా వస్తుంటారు. దీంతో దేవాలయాలకు ఆదాయం బాగా ఉంది. ఇక మంత్రాలయంలో శ్రీరాఘవేంద్ర స్వామి సజీవ సమాది పొందిన మంత్రాలయం పుణ్యక్షేత్రంలో ఏడాది పొడువున భక్తులతో సందడిగా ఉంటుంది. ఇంత ప్రసిద్ధి చెందిన మంత్రాలయం నియోజకవర్గంలో నాలుగో సారి అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. మూడుసార్లు జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అన్ని పార్టీలు పోటీలో నిలబడగా రాఘవేంద్రుని ఆశ్శీస్సులు బాలనాగిరెడ్డిపైనే ఉండటంతో ఆయనే ఈ నియోజకవర్గంలో ముచ్చటగా మూడు సార్లు ఎంఎల్ఏగా గెలిచారు. మరి ఈ సారి జరిగే ఎన్నికల్లో వైకాపా తరుపున బాలనాగిరెడ్డి, టిడిపి తరుపున బీసీ నాయకులైన వాల్మీకి వర్గంకు చెందిన ఆకుల రాఘవేంద్రరెడ్డి ఇరు పార్టీల నాయకులు బరిలో నిలిచారు. మరి రాఘవేంద్రుని కరుణ ఎవరిపై ఉందో చివరి వరకు వేచి చూడాల్సిందే..

## నేటి నుంచి టెన్త్ పరీక్షలు



**: పొరపాట్లకు తావు లేకుండా చర్యలు**

**: సిట్టింగ్ స్కాడ్, ఫ్లయింగ్స్ స్కాడ్‌లు ఏర్పాటు**

**కర్నూలు, మార్చి 17, ప్రభాతవార్త :** జిల్లాలో పదవ తరగతి పరీక్షల నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసామని జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్ తెలిపారు.ఎలాంటి పొరపాట్లు జరగకుండా ప్రత్యేక చర్యలతో పాటు సిట్టింగ్స్, ఫ్లయింగ్ స్క్వాడ్లు ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు. ఆదివారం ఉదయం విద్యాశాఖ అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన తెలిపిన వివరాలు ఎలా ఉన్నాయి. జిల్లా నంధు 162 పరీక్ష కేంద్రాలలో 37801 మంది విద్యార్థులు పరీక్షకు హాజారు అవుచున్నారు. ఈ కేంద్రాలలో 162 మంది చీఫ్ సూపరింటెండెంట్లు మరియు 162 మంది డెపార్ట్మెంటల్ ఆఫీసర్స్‌ను నియమించారు. 17 సి సెంటర్లకు కాను 13 మంది కస్టోడియన్లను నియమించారు మరియు ఫ్లైయింగ్ స్క్వాడ్ లు 7 బృందాలను నియమించడమైనది. 162 పరీక్ష కేంద్రాలకు గాను 44 మంధి సిట్టింగ్ స్క్వాడ్ లను నియమించడమైనది. పరీక్షకు సంబంధించి కట్టుధిట్టమైన యేర్పాట్లు చేయడం జరిగింది. డిఈఓ కార్యలయము, కర్నూలు నందు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయబడింది. 9398966124 కు సంప్రదించవలెను. ఈ పరీక్షలతో పాటు జరుగుతున్న ఎస్ఎస్సి అండ్ ఇంటర్మీడియట్ ఓపెన్ స్కూల్ పరీక్షలకు 21 కేంద్రలనందు 3773 మంది విద్యార్థులు పరీక్షకు హాజారు అవుచున్నారు. ఈ కేంద్రాలలో 21 మంది చీఫ్ సూపరింటెండెంట్లు మరియు 21 మంది డెపార్ట్మెంటల్ ఆఫీసర్స్ ను నియమించబడ్డారు. 21 సెంటర్లకు ఫ్లైయింగ్ స్క్వాడ్ లు 5 బృందాలను నియమించడమైనది. 162 పరీక్ష కేంద్రాలకు గాను 44 మంధి సిట్టింగ్ స్క్వాడ్ లను నియమించడమైనది. పరీక్షకు సంబంధించి కట్టుధిట్టమైన యేర్పాట్లు చేయడం జరిగిందని మీడియా సమావేశం నందు జిల్లా విద్యా శాఖాధికారి తెలియచేశారు .

## పల్స్ పోలియోకు.. డబుల్ బడ్జెట్టా ..!?

**(మొదటి పేజీ తరువాయి ) :** సంబంధించి పల్స్ పోలియో కార్యక్రమానికి 25 లక్షల బడ్జెట్ సరిపోతుందని అప్పటి కలెక్టర్ కోటేశ్వరరావు డిసైడ్ చేశారు. కాగా గత గత సంవత్సరం లో కార్యక్రమం జరగలేదు. కావున సదరు లెక్కలు, అంచనాలు మరుగున పడిపోయాయి. జిల్లా విభజన తరువాత ఈ సంవత్సరం కర్నూలు, నంద్యాల జిల్లాలకు వేరువేరుగా బడ్జెట్ కేటాయించారు. అందులో ఒక కర్నూలు జిల్లాకు మాత్రమే రూ.25,06,700 కేటాయించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు రాష్ట్ర ప్రభుత్వం నుంచి కేవలం కర్నూలు జిల్లాకు మాత్రమే వచ్చిన రూ 25 లక్షల బడ్జెట్తో కలెక్టర్ డాక్టర్ సృజనకు ప్రపోజల్సు పెట్టారు. ఆమెకు కలెక్టర్ కోటేశ్వరరావు నిర్ణయాన్ని కాని బడ్జెట్ తిప్పి పంపడం కాని వివరించలేదని తెలుస్తోంది. ఆమె వచ్చిన బడ్జెట్ మొత్తం వాడుకునేందుకు అనుమతించారు. ఆహా ఏమి మా భాగ్యం అన్న రీతిలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు మొత్తం బడ్జెట్‌తో కార్యాక్రమం నిర్వహించారు. గత లెక్కలతో పోల్చితే జిల్లా విభజనతో నంద్యాలకు కాకుండా కర్నూలు జిల్లాకు కేవలం రూ.12 లక్షలు సరిపోతుంది. కాని రూ.25 లక్షల బడ్జెట్‌తో కార్యక్రమం చేశామంటున్నారు. గతంలోనూ, ఇప్పుడు పల్స్ పోలియో బూత్‌ల సంఖ్య కానీ, సిబ్బంది సంఖ్య గాని, కార్యకర్తల సంఖ్య కాని మారలేదు. మరి అప్పటికీ ఇప్పటికీ వచ్చిన మార్పు ఏంటి అంటే ఎవరు సమాధానం చెప్పలేరు. అంటే ఆ శాఖ ఏర్పాటు చేసే పల్స్ పోలియో ఏర్పాట్లకు సంబంధించిన లెక్కలలోనే మతలబు ఉందనే చర్చ జరుగుతంది. ప్రభుత్వం నుంచి వచ్చే నిధులు ఖర్చు చేయడంలో అధికారులు చిత్తశుద్దితో వ్యవహరించాలని విమర్శలు వస్తున్నాయి.

**వివరణ...** పల్స్‌పోలియో కార్యాక్రమానికి గతం కన్నా రెట్టింపు బడ్జెట్ రావడంపై మాజీ డీఎంహెచ్ఓ రామ గిడ్డయ్య ఈ నెల 2వ తేదిన జరిగిన ప్రెస్‌మీట్ వివరణ ఇచ్చారు. రెండు సంవత్సరాల క్రితం ఉమ్మడి జిల్లాలో రూ.25 లక్షలతో కార్యాక్రమం నిర్వహించామన్నారు. ఈ దఫా నంద్యాలకు కాకుండా కేవలం కర్నూలుకే రూ.25 లక్షలు బడ్జెట్ కేటాయించారన్నారు. అయితే అప్పటికి ఇప్పటికి ధరలు పెరిగాయి కావున అంత బడ్జెట్ అవసరమని ఆయన వివరించారు. అదే సమయంలో గత ప్రోగ్రాంకు ఇప్పటి ప్రోగ్రాంకు డీఐఓగా వ్యవహరించిన ప్రస్తుత డీఎంహెచ్ఓ ప్రవీణ్‌కుమార్ కూడా వివరణ ఇచ్చారు. గతంలో బడ్జెట్ తక్కువ ఇవ్వడంతో కొందరికి బిల్లులు చెల్లించలేదన్నారు. గత కలెక్టర్ నిర్ణయాన్ని కూడా ప్రస్తుత కలెక్టర్‌కు వివరించినట్లు ఆయన చెప్పారు.

### సమయోధుల మధ్య హోరా హోరిగా

## ఎన్నికల బరికి సిద్ధం..!

**(మొదటి పేజీ తరువాయి ) :** నేతలను అభ్యర్థులను ఖరారు చేశారు. నియోజకవర్గంలో జరుగుతున్న రాజకీయ పరిణామాల దృష్ట్య వైసిపి పార్టీలో ఓ ప్రత్యేక త్రిసభ్య కమిటిని నియమించి అసంతృప్తి వ్యతిరేక వాదులను హక్కున చేర్చుకునేందుకు కాసులతో కనకవర్షం కురిపిస్తున్నట్లు పట్టణ ప్రజలో చర్చలు కొనసాగుతున్నాయి. ఇది వరకే ఎన్నికల కమీషన్ ఆదేశాలు ఉల్లంఘన చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకోక తప్పదని వాలంటీరులకు ఘాట్‌గా హెచ్చరించిన విషయం తెలసిందే. అయితే ఎన్నికల్లో కీలకంగా వాలంటీరులు విధులు నిర్వహించాలంటూ ఒకొక్క వాలంటీరికి రూ.5వేలు ముడుపులు అందిన్నట్లు మరో సమాచారం. నియోజకవర్గంలో రోజు ఒక రాజకీయ కొనసాగుతున్న నేపథ్యంలో ఆయా పార్టీల నేతలు గెలుపు ఓటమిలపై రాజకీయ ప్రణాళిక వ్యూహంను సిద్ధం చేసుకున్నారు. శ్రీశైలం నియోజకవర్గంలో బండిఆత్మకూరు, మహనంది, శ్రీశైలం, ఆత్మకూరు మున్సిపాలిటితో సహా 5మండలలో ప్రజలు ఏ పార్టీని ఆదరిస్తారో నేతలకు తెలియాల్సి ఉంది. రాజకీయ సమీకరణలు మారుతున్న నేపథ్యంలో హోరా హోరిగా నేతల మధ్యలో అభ్యర్థుల పోటీ కొనసాగనుంది. ఈ పోటీలో గెలుపు ఓటమిలపైన ఇరుపార్టీల నేతలు సిద్ధంగా ఉన్నట్లు తెలసింది. ఎంఎల్ఏ పీఠంపై ఏ నాయకుడికి మల్లన్న ఆశీస్సులు వరిస్తాయో ప్రజలకే తెలియాల్సి ఉంది. డబ్బు చూసి ఓటును అమ్ముకుంటారా లేక ప్రజా పరిపాలన చూసి స్వచ్ఛందంగా ప్రజలు ప్రజా పరిపాలకుడిని ఎంచుకుంటారో అనే విషయాలపై నేతలు ముందస్తుగానే నిఘా వర్గాలతో సిద్ధమవుతున్నారు. గడిచిన మూడు నెలలో తెలుగుదేశం పార్టీలో భారీ స్థాయిలో వైసిపి పార్టీ నేతలను చేరికలు కొనసాగించారు. ఏదిఏమైన్నప్పటికి త్వరలోనే అభ్యర్థుల భవితవ్యం తెలనుంది. నేటి నుంచి నియోజకవర్గంలో ఇరుపార్టీల నేతలు హోరా హోరిగా రాజకీయంను కొనసాగించనున్నారు.

## నేడు 10వరతగతి పరీక్షలు ప్రారంభము

**: 625 మంది పరీక్షలకు హజరవుతున్న విద్యార్థులు**

**పగిడ్యాల, మార్చి 17,ప్రభాతవార్త :** రాష్ట్ర విద్యాశాఖ 2023- 24 విద్యాసంవత్సరానికి గాను నిర్వహిస్తున్న 10వ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాటు పూర్తిచేశామనీ అధికారులు ఛీప్‌సూపరింటెండ్‌ంట్, డిపార్టుమెంట్ అధికారులు తెలిపారు. మండల విద్యాశాఖాధికారి పి.సుభాన్ మాట్లాడుతూ మాట్లాడుతూ 18వతేదీ నుండి 30వతేదీవరకు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందనీ, ఉదయం 9.30గంటల నుండి 12.45గంట వరకు పరీక్ష ఉంటుందన్నారు. రెగ్యూలర్ విద్యార్థులు 457మంది ప్రైవేటు విద్యార్థులు 168మంది మొత్తం 625మంది పరీక్షలు రాస్తున్నారన్నారు. పగిడ్యాల జెడ్పీపాఠశాల పరీక్షా కేంద్రంలో రెగ్యూలర్ విద్యార్థులు 162 మంది, ప్రైవేట్ విద్యార్థులు 59మంది, మొత్తం 221మంది విద్యార్థులు పరీక్షలకు హజరవుతున్నారనీ, లక్ష్మాపురం అంచవద్ద ఉన్న డాక్టర బిఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాల పరీక్షా కేంద్రంలో రెగ్యూలర్ విద్యార్థులు 180మంది, ప్రైవేట్ విద్యార్థులు 53మంది మొత్తం 233 మంది విద్యార్థులు హాజరవుతున్నారన్నారు.పగిడ్యాల జెడ్పీ పాఠశాల పరీక్షా కేంద్రం ఛీప్‌సూపరింటెండెంట్ కె.మధుసూదనరావు, డిపార్టుమెంట్ అధికారి జెడ్.సత్యనారాయణ, లక్ష్మాపు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల పరీక్షా కేంద్రం ఛీప్ సూపరింటెండ్ంట్ ఎల్లనాయుడు, డిపార్టుమెంటు అధికారిగా వెంకట్రామిరెడ్డి, పాతముచ్చుమర్రి జెడ్పీపాఠశాల పరీక్షా కేంద్రం ఛీప్ సూపరింటెండెంట్ సలీంభాష, డిపార్టుమెంట్ అధికారి రషీద్ మియ్యా లను అధికారులు నియమించారు.

## ఎన్నికల ప్రవర్తనా నియామావళిని కట్టుదిట్టంగా అమలు చేయండి

**నంద్యాల, మార్చి 17, ప్రభాతవార్త ప్రతినిధిః**




భారత ఎన్నికల సంఘం సాధారణ ఎన్నికల షెడ్యూల్ వెలువరించిన నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కట్టుదిట్టంగా అమలు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి డా.కె శ్రీనివాసులు రిటర్నింగ్ అధికారులను, ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్‌లను అదేశించారు. ఆదివారం ఎన్నికల ప్రవర్తనా నియమావళి పటిష్ఠ అమలుపై ఎన్నికల అధికారులు తీసుకుంటున్న చర్యలపై రాష్ట్ర సచివాలయం నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా విడియోకాన్ఫరెన్స ద్వారా సమీక్షించారు. కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టరు. డిఆర్వో పద్మజ తదితరులు పాల్గొన్నారు. ఈసందర బ్ంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ జిల్లాలో మోడల్ కోడ్ అఫ్ కాండెక్ట్ (ఎంసిసి) అమలును పటిష్టంగా అమలు చేయాలని, ఏమాత్రం నిర్లక్ష్యం చేసినా సంబంధిత అధికారులను ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. సివిజిల్ యాప్‌కు ప్రజల నుండి ఫిర్యాదులు వస్తున్నాయని మరింత బలోపేతం చేసి యాప్ నుంచి వచ్చే ఫిర్యాదులకు 100 నిమిషాల్లో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరు అదేశించారు. పార్టీలకు చెందిన బ్యానర్లు, స్టిక్కర్లు, ఫోటోలు, ఇతర క్యాలెండర్లు జెండాలను బసా ్టండ్, రైల్వేస్టేషన్లలో రోడ్డుకిరువైపులా ముఖ్య కూడలి ప్రాంతాల్లోని అన్ని హోర్డింగ్‌లను రిటర్నింగ్ అధికారులు సంబంధిత ఏఆర్వోలు, ఎంపిడిఓలతో మాట్లాడి తక్షణమే తొలగించాలని కలెక్టరు అదేశించారు. అంతకు ముందు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అదికారి ముఖేష్ కుమార్ మీనా మాట్లాడుతూ ఎన్నికల షెడ్యూల్ వెలువడిన నేపథ్యంలో ప్రభుత్వ కార్యాలయాలు, బహిరంగ స్థలాల్లో రాజకీయ ప్రకటనలతో ఉన్న హోర్డింగ్‌లను కటౌట్‌లను తక్షణమే తొలగించాలని జిల్లా ఎన్నికల అధికారులను అదేశించారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించినప్పటి నుండి 24 గంటల్లో ప్రభుత్వ కార్యాలయాలు, బహిరంగ ప్రదేశాల్లో 48 గంటల్లో ప్రైవేట్ వ్యక్తుల స్థలాల్లో అనుమతి లేకుండా ఉన్న రాజకీయ ప్రకటనలను తొలగించాల్సి ఉంటుందన్నారు. నియమ నిబంధనలు పటిష్టంగా అమలు పర్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. సెక్టోరల్ అధికారులకు మెజిస్టిరియల్ అధికారులు ఇచ్చే ప్రతిపాదనలను వెంటనే హోం శాఖకు పంపాలని సూచించారు.

## రుగ్మతలు పారద్రోలే మహిమాన్వితుడు.. శ్రీ గురు సుబ్బారుధా..

**– నేడు రంగప్ప గట్టు వద్ద సుబ్బారుడా రథోత్సవం..**





**కోసిగి, మార్చి 17, ప్రభాతవార్త :** మానసిక, శారీరక రుగ్మతలు, బాధలు పారద్రోలి ప్రజలకు ఆత మ్ర సంతృప్తి నిచ్చే ఆధ్యాత్మిక పరమపూజ్యులు శ్రీ గురు సుబ్బారుధా స్వామి 61వ రథోత్సవం సోమవారం సాయంత్రం అత్యంత వైభవంగా జరుగుతున్నట్లు ఆలయ నిర్వహకులు మఠం చంద్రయ్య, మఠం మల్లికార్జున, బొంబాయి దయాలు తెలిపారు. ప్రతి సంవత్సరం ఫాల్గుణనామా శుద్ద దశమి రోజు కోసిగి ఊరు శివార్లో, రంగప్ప గట్టు ప్రాంతం నందు గల ఆలయంలో ఈ రథోత్సవం జరుగుతుందని అర్చకులు తెలిపారు. ఎలాంటి శరీర రుగ్మతలు ఉన్నా స్వామివారిని కొలిస్తే ఈ రుగ్మతలు పోతాయన్నారు. ముఖ్యంగా శ్రీ సుబ్బారుడు స్వామి చెప్పినట్లు ఈ ప్రాంతంలో మూడు మతాలు(హిందూ, క్రైస్తవ్యం, ఇస్లాం)లకు సంబందించిన విశేషాలు జరుగుతాయని, అంతేకాక కోసిగి ప్రాంతానికి మూడు సార్లు ఆకాశ విహంగాలు వస్తాయని చెప్పిన వాక్కులు నిజమయ్యాయన్నారు. సోమవారం ఉదయం నుండే యజ్ఞ యగాలు నిర్వహించి హోమం నిర్వహించబడునని తెలిపారు. రథంకు గణపతి పూజ, దేవతా కలషా స్థాపనా, పంచగవ్యప్రాశన, గోపూజ, దేవతలకు పంచామృతాభిషేకం, పుష్పార్చన, దేవతాపూజా హోమం, పూర్ణాహుతి, మహా మంగళ హారతి, నవగ్రహా పూజలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు వివరించారు. అనంతరం సాయంకాలం స్వామివారిని రథంపై కూర్చోండబెట్టి రథాన్ని లాగుతారన్నారు. కావున భక్తులు ఈ రథోత్సవంలంలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించి స్వామి కృపకు పాత్రులు కావలెనని కోరారు. ఈ రథోత్సవానికి మంత్రాలయం ఎంఎల్ఏ బాలనాగిరెడ్డి తరుపున వారి తనయులు ప్రదీప్‌రెడ్డి, మండల ఇంచార్జీ మురళీమోహన్‌రెడ్డి, ఇతర ప్రముఖులు, తదతరులు పాల్గొంటారని తెలిపారు.

## టిడిపిలోకి వైసిపి నేత నరవ విరుపాక్షిరెడ్డి..!

**– గత కొంతకాలంగా వైసిపి కార్యక్రమాలకు దూరం..**

**– పార్టీలోకి ఆహ్వానించిన టిడిపి మంత్రాలయం ఎమ్మెల్యే అభ్యర్థి రాఘవేందర్ రెడ్డి**



**పెద్దకడుబూరు,మార్చి 17,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన పెద్దకడుబూరు గ్రామానికి చెందిన వైసిపి నేత నరవ విరుపాక్షిరెడ్డి టిడిపి పార్టీలోకి చేరుతున్నట్లు తెలుస్తుంది. వైసిపిలో ఉన్నా గత కొంతకాలంగా పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటూ ఇంటికే పరిమితమయ్యాడు. ఇటీవల మంత్రాలయం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా మాధవరం రాఘవేందర్‌రెడ్డిని టిడిపి అధిష్టానం ప్రకటించడంతో పెద్దకడుబూరు వైసిపి నేత విరుపాక్షిరెడ్డి కుటుంబానికి రాఘవేందర్‌రెడ్డి కుటుంబంతో రాజకీయపరంగా ఉన్న మంచి సంబంధాల దృష్ట్యా రాఘవేందర్‌రెడ్డి విరుపాక్షుడిని కలిసినట్లు తెలుస్తుంది. అలాగే విరుపాక్షి రెడ్డి గతంలో స్వర్గీయ మాధవరం రామిరెడ్డితో కలిసి టిడిపి పార్టీలో పనిచేశారు. గత 2019ఎన్నికలకు ముందు విరుపాక్షిరెడ్డి అతని తనయుడు నరవ రాజశేఖర్‌రెడ్డి వైసిపి తీర్థం పుచ్చుకున్నారు. వైసిపి పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత తనకు గానీ తన కుటుంబ సభ్యులకు గాని ఎలాంటి పదవులు దక్కకపోవడంతో పార్టీపై కొంత అసంతృప్తితో పార్టీ కార్య క్రమాలకు విరుపాక్షి రెడ్డి తనయుడు రాజశేఖర్‌రెడ్డి మాత్రం అప్పుడప్పుడు అంటిముట్టనట్లుగా వైసిపి కార్యక్రమాలకు హాజరవుతున్నారు. విరుపాక్షి రెడ్డికి గతంలో ఉన్న పాత పరిచయాల వల్ల రాఘవేందర్‌రెడ్డి వైసిపి నుండి టిడిపిలోకి చేరిన తర్వాత స్వయంగా విరుపాక్షి రెడ్డి ఇంటికి వచ్చి తమకు అండగా ఉండాలని అవసరమైతే తమ వెంట నడవాలని ఆహ్వానించినట్లు సమాచారం. అలాగే రాఘవేందర్‌రెడ్డికి మంత్రాలయం ఎమ్మెల్యే సీటును టిడిపి అధిష్టానం కేటాయించిన తర్వాత మరోసారి ఫోన్ ద్వారా విరుపాక్షి రెడ్డితో పార్టీ మార్పుపై చర్చించినట్లు తెలుస్తుంది. టిడిపిలోకి వెళితే నరవ విరుపాక్షిరెడ్డి ఒక్కరే వెళ్తారా..లేక అతని తనయుడు నరవ రాజశేఖర్ రెడ్డి కూడా వైసిపి పార్టీని వీడుతారా అనే దానిపై గ్రామంలో పలువురు చర్చించుకుంటున్నారు. అన్ని కుదిరితే టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా రాఘవేందర్ రెడ్డి పెద్దకడుబూరు మండల మొదటి పర్యటనలోనే నరవ విరుపాక్షిరెడ్డి కుటుంబం వైసిపిని వీడి టిడిపి పార్టీలో చేరే అవకాశం ఉందని టిడిపి కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు. ప్రభాతవార్త పార్టీ మార్పుపై నరవ రాజశేఖర్‌రెడ్డితో మాట్లాడగా తమ కుటుంబాన్ని టిడిపిలోకి రాఘవేందర్‌రెడ్డి ఆహ్వానించిన మాట వాస్తవమేనని పార్టీ మార్పుపై ఏ నిర్ణయం తీసుకోలేదని తమ అనుచరులతో చర్చించిన తర్వాతే పార్ట్ మారే విషయమై ఆలోచిస్తామన్నారు. విరుపాక్షిరెడ్డి సోదరుడు నవర రమాకాంత్‌రెడ్డి టిడిపిలో తిక్కారెడ్డి వెంట నడుస్తున్నాడు గతంలో రాజకీయపరంగా నరవ సోదరులకు కొంతకాలం గ్యాప్ వచ్చింది. రాబోయే రోజుల్లో పెద్దకడుబూరు టిడిపిలో రాజకీయ సమీకరణాలు ఎలా మారుతాయో వేచిచూడాల్సిందే..!

## 21న ఎస్ఎఫ్ఐ ఆద్వర్యంలో ఉచిత ఎంసెట్ కోచింగ్



**ఆదోని రూరల్,మార్చి 17,ప్రభాతవార్త :** ఇంజనీరింగ్ ప్రవేశ పరీక్ష ఇంటర్ ఎంపిసి పూర్తయని విద్యార్థులకు ఈ నెల 21న ఎస్ఎఫ్ఐ ఆద్వవర్యంలో ఉచిత ఎంసెట్ కోచింగ్ ఇవ్వనున్నట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులు కోరారు. గ్రామీణ విద్యార్థిని,విద్యార్థులను దృష్టిలో ఉంచుకుని ఈ నెల 21వ తేదీ నుండి ఏప్రిల్ 23వ తేదీ వరకు దాదాపు 33రోజుల పాటు ఎస్ఎఫ్ఐ ఆద్వర్యంలో ఉచిత ఎంసెట్ కోచింగ్ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కోచింగ్ పూర్తిగా ఉచితమని పట్టణంలోని విశ్వనారాయణ జూనియర్ కళాశాల నందు కోచింగ్ ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆసక్తి గల విద్యార్థులు 9052166745, 9515291609లను సంప్రదించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు.

## ప్రైవేటు పాఠశాలల సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించాలి



**ఆలూరు,మార్చి 17,ప్రభాతవార్త :** ప్రైవేటు పాఠశాలల సమస్యల పరిష్కారానికై ప్రభుత్వం దృష్టి సారించాలని ఏపి ప్రైవేట్ స్కూల్స్ అన్ ఎయిడెడ్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ జిల్లా నాయకులు రాజేంద్ర రెడ్డి,ఉపాధ్యక్షులు రఘునాథ్‌లు కోరారు. ఆదివారం ఆలూరు లిటిల్ ఏంజిల్స్ ఇం.మీ స్కూల్‌లో ఆలూరు తాలుక ప్రైవేటు స్కూల్స్ జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలూరు యూనిట్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా డిఐవి విజయరాజు,కార్యదర్శిగా కాబుల్ సాబ్, కోశాధికారిగా మల్లికార్జున, ఉపాధ్యక్షులుగా చంద్రశేఖర్,ప్రగతి సహాయ కార్యదర్శులుగా లక్ష్మణ్, చంద్రమోహన్,గౌరవ సలహాదారుడుగా గురునాథ్,ఈసి మెంబర్స్‌గా శివలింగయ్య స్వామి,హాజిమలంబ్ బాబా,తిమ్మప్ప,ప్రకాష్‌లను ఎన్నుకున్నారు. ప్రైవేటు స్కూల్స్ ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికై ప్రభుత్వం చొరవ చూపాలన్నారు. కార్యక్రమంలో న్యాయవాది ప్రవీణ్ పాల్గొన్నారు.

## తిక్కారెడ్డి బలపరచిన బిసిలకే టికెట్ కేటాయించాలి

**– మాజీ ఫిషర్‌మెన్ స్టేట్ మాజీ డైరెక్టర్ నవీన్‌కుమార్**



**మంత్రాలయం,మార్చి 17,ప్రభాతవార్త:** మంత్రాలయం నియోజకవర్గ టిడిపి ఇంఛార్జ్ తిక్కారెడ్డి బలపరచిన బిసిలకే ఎంఎల్ఏ టికెట్ కేటాయించాలని మాజీ ఫిషర్‌మెన్ స్టేట్ డైరెక్టర్ నవీన్‌కుమార్ అన్నారు. ఆదివారం మంత్రాయలంలో తిక్కారెడ్డితో కలిసి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 15 సం.లుగా నియోజ కవర్గంలో టిడిపి పార్టీని నిలబెట్టి కార్యకర్తలను, నాయకులను కాపాడుకుంటూ వచ్చిన తిక్కారెడ్డికే ఎంఎల్ఏ టికెట్ కేటాయించాలని లేనిపక్షంలో బిసిలకు ఇవ్వాలని అధిష్టానం నిర్ణయిస్తే తిక్కారెడ్డి బలపరచే నాకు అనగా నవీన్‌కుమార్‌కు ఇవ్వాలన్నారు.గత 10.సం.లుగా పార్టీలో ఉంటూ తిక్కారెడ్డి వెంట ఉన్నామన్నారు.నిన్నగాక మొన్న పార్టీలోకి వచ్చిన రాఘవేంద్రరెడ్డికి టికెట్ ఎలా ఇస్తారంటూ ప్రశ్నించారు.గ్రామాల్లో నాయకులు, కార్యకర్తలు లేకుండా రేపు ఓట్లకు వెళితే ప్రజలు సహకరించరన్నారు.త్వరలోనే టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబును కలిసి నియోజకవర్గ పరిస్థితులు వివరిస్తామన్నారు.పార్టీలో కష్టపడిన వారికే టికెట్ ఇవ్వాలన్నారు.ఇప్పటికైనా అధిష్టానం టికెట్‌పై పునరాలోచన చేసి ఎంఎల్ఏ అభ్యర్థిని మార్చాలన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ పన్నగ వెంకటేష్,ఎంపిటిసి నక్కి వెంకటేష్ ,జిల్లా మత స్యశాఖ అధ్యక్షులు శ్రీనివాసులు,సాగునీటి సంఘం అధ్యక్షులు శేషన్న,సిద్దప్పధని, ఈరన్న,రామచంద్రారెడ్డి,వట్టెప్ప నరసింహులు,యోబు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాలలో శాంతిభద్రతాలకు విఘాతం కలిగిస్తే చర్యలు



**: ఆత్మకూరు రూరల్ సర్కిల్‌ఇన్‌స్పెక్టర్ నాగభూషణ్**

**: గ్రామీణ ప్రాంతాలలో ప్రత్యేక పోలీసు బలగాలతో కవాత్**

**: ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘున చేస్తే చర్యలు తీసుకోక తప్పదు**

**: ఫ్యాక్షన్ గ్రామీణ ప్రాంతాలపై ప్రత్యేక నిఘా**

ఆత్మకూరు మార్చి17,ప్రభాతవార్త: ఎన్నికల సమయంలో గ్రామీణ ప్రాంతాలలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠినమైన చర్యలు తీసుకోక తప్పదని ఆత్మకూరు రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నాగభూషణ్ పేర్కొన్నారు. ఆదివారం ప్రత్యేక పోలీసు బలగాలతో ప్యాక్షన్ గ్రామీణ ప్రాంతాలలో కవాత్ నిర్వహించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ప్రశాంతమైన వాతవరణంలో ఎన్నికలు నిర్వహించుకోవాలని వివరించారు. ఎన్నికల అధికారుల ఆదేశాల మేరకు ప్రత్యేక పోలీసు బలగాలు ఉన్నాయని గుర్తు చేశారు. నంద్యాల జిల్లా ఎస్పీ రఘువీరారెడ్డి, ఆత్మకూరు డిఎస్పీ శ్రీనివాసరావుల ఆదేశాల మేరకు ప్రతి రోజు గ్రామీణ ప్రాంతాలలో పోలీసు బలగాలతో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని తెలియజేశారు. ముఖ్యంగా గత మూడు రోజుల నుంచి ఆత్మకూరు గ్రామీణ ప్రాంతాలలో కరివేన, వడ్లరామాపురం, కురుకుందతో పాటు కొత్తపల్లి మండలంలోని శివపురం, పాములపాడు, వెలుగోడు మండలాలో అనుమానంగా ఉన్న గ్రామీణ ప్రాంతాలలో ప్రత్యేక నిఘా ఉంచడం జరిగిందని వివరించారు. ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘున చేస్తూ శాంతిభద్రతాలకు విఘాతం కలిగించే విదంగా అక్రమ మద్యం, నాటుసారా, ఇతర ఆసాంఘిక శక్తులకు కొమ్ముకాస్తే కఠినమైన చర్యలు తీసుకోక తప్పదని హెచ్చరించారు.

## రచ్చుమర్రి గ్రామస్తులు టిడిపిలో చేరిక



**మాధవరం(మంత్రాలయం),మార్చి 17.ప్రభాతవార్త:** మండల పరిధిలోని రచ్చుమర్రి గ్రామానికి చెందిన సుమారు 20 కుటుంబాలు ఆదివారం టిడిపి పార్టీలో చేరారు.టిడిపి ఎంఎల్ఏ అభ్యర్థి రాఘవేంద్రరెడ్డి సమక్షంలో వీరు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు.గ్రామానికి చెందిన పోలి జొల్లన్న,నరసింహులు,బొజ్జప్ప, రాజన్న, చిన్న బంగారయ్య తదితర సుమారు 100 మంది టిడిపి పార్టీలో చేరారు.వీరికి రాఘవేంద్రరెడ్డి పార్టీ జెండాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.చంద్రబాబు చేసే సంక్షేమ,అభివృద్ధిని తెలుసుకొని పార్టీలో చేరినట్లు రాఘవేంద్రరెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో రఘునాథ్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, శివ,వీరేష్,హనుమంతు,ఉసేని,వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 22న మూగితాత ఉరుసు



**దేవనకొండ,మార్చి 17,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన దేవనకొండలో కొలువుదీరిన శ్రీ మూగితాత ఉరుసు ఈ నెల 22వ తేదీన నిర్వహిస్తున్నట్లు మూగితాత దర్గా కమిటీ భక్త బృందం, గ్రామ ప్రజలు ఆదివారం విలేకర్లకు తెలిపారు. ఈ నెల 21న గంధం,22న ఉరుసు,23న జియారత్ వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. కావున ఉరుసు ఉత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి మన్ననలు పొందాలని కోరారు. ఉరుసు ఉత్సవాలకు వచ్చే భక్తాదులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండ అన్ని వసతులు కల్పిస్తామన్నారు.

## మాలమల్లేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు



**హొళగుంద,మార్చి 17,ప్రభాతవార్త :** మండలంలోని నెరణికి,నెరణికి తాండ,కొత్తపేట గ్రామాల మద్య ఎత్తైన కొండల్లో వెలసిన దేవరగట్టు శ్రీ మాలమల్లేశ్వర స్వామికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం కావడంతో ఆలయ అర్చకులు మల్లయ్య స్వామి,మహేష్ స్వామిలు మాలమల్లేశ్వర స్వామికి జలాభిషేకం,బండారు అర్చన,అమ్మవారికి కుంకుమార్చన, మహామంగళా రతినిచ్చి విశేష పూజలు చేశారు. మహిళలు ప్రతిమెట్టుకు కుంకుమ బండారు అంటిస్తూ,మెట్టుమెట్టుకు దీపాలు వెలిగిస్తూ గిరిపైకి ఎక్కారు. విచ్చేసిన భక్తులకు అన్నదాన వసతి కల్పించారు. ఈ పూజల్లో పెద్దఎత్తున భక్తులు పాల్గొనడంతో దేవరగట్టు ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది.

## జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం పోరాటం

**– ఏపీడబ్ల్యుజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు**

**నంద్యాల విద్య, మార్చి 17, ప్రభాతవార్తః** రాష్ట్రవ్యాప్ ్తంగా జర్నలిస్టుల సమస్య పరిష్కారం కోసం ఏపీడబ్ల్యుజేఎఫ్ నిరంతరం పోరాటం చేస్తుందని రాష్ట్ర అధ్యక్షులు వెంకటరావు పేర్కొన్నారు. ఆదివారం నంద్యాల జిల్లాస్థాయి జర్నలిస్టుల సమావేశం నిర్వహించారు. రాష్ట్ర కమిటీ సభ్యులు గోరంట్లతో పాటు పలువురు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో జర్నలిస్టులపై దాడులు పెరుగుతున్నాయని వారికి రక్షణ కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. జర ్నలిస్టులకు ఇంటి స్థలాలు, పెన్షన్లు వారి పిల్లలకు విద్యాసంస్థల్లో రాయితీ కోసం ప్రభుత్వంపై కొన్ని సంవత ్సరాలుగా ఒత్తిడి తీసుకువస్తున్నామని పేర్కొన్నారు. దాడులు నియంత్రించడానికి ప్రత్యేకక చట్టం తీసుకురావాలని వారు కోరారు. ఈసందర్భంగా నంద్యాల నియోజకవర్గం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా కాకర్ల శివ, ప్రధాన కార్యదర్శిగా జగన్‌మోహన్, కోశాధికారిగా జాషువా, ఉపాధ్యక్షులుగా ప్రకాష్, సాక్షి గిరి, సాక్షి సుబ్బరాయుడు, మస్తాన్, సహాయ కార్యదర్శిగా అబ్దుల్, ఇక్బాల్ రాజు, నాగరాజు, పవన్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరందరి చేత రాష్ట్ర అధ్యక్షుడు వెంకటరావు ప్రమాణస్వీకారం చేయించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార వ్యవర్గ సభ్యులు మౌలాలి, నంద్యాల జిల్లా కన్వీనర్ మద్దయ్య, కర్నూలు జిల్లా కన్వీనరు నాగేంద్ర, గౌరవాధ్యక్షులు మాదాల శ్రీనివాసులు, గౌరవ సలహాదారు శ్రీనివాసులుతో పాటు ఆళ్లగడ్డ, బనగానపల్లె, డోన్, ఆత్మకూరు, పాణ్యం నుండి పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

## మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు ఫారూఖ్ షిబ్లీని కలిసి మీనాక్షినాయుడు



**ఆదోని రూరల్,మార్చి 17,ప్రభాతవార్త :** మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు ఫారూఖ్ షిబ్లీని మాజీ ఎమ్మెల్యే,టిడిపి ఇంచార్జ్ మీనాక్షినాయుడు ఆదివారం విజయవాడలో ఉన్న మైనార్టీ హ క్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర కార్యా లయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఆదోని ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి ముస్లిం మైనార్టీలపై చేసిన అరాచకాలను సవివరంగా వివరించి మీరు మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి తరుపున వైసిపి ప్రభుత్వంపై తిరస్కార పత్రం ద్వారా చేస్తున్న పోరాటం అమోఘమని కొనియాడారు. ఆదోని ప్రాంత ముస్లింలు నన్ను వారి కుటుంబ సభ్యునిగా భావిస్తారన్నారు. అలాగే అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ప్రచారం నిమిత్తం మీకు ఆదోనిలో ప్రచారానికి రావాలని ఫారూఖ్ షిబ్లీని ఆహ్వానించారు. ఇందుకు స్పందించిన ఫారూఖ్ షిబ్లీ మాట్లాడుతూ కచ్చితంగా వైసిపిని గద్దె దించేందుకు మేము సిద్ధంగా ఉన్నామని అలాగే ఆదోని ప్రాంతంలో మత సామరస్యం కొరకు ముందుకు కొనసాగాలని మతతత్వ శక్తులను దూరంగా ఉంటేనే ఇది సాధ్యపడుతుందని అన్నారు. అలాగే రానున్న ఎన్నికల్లో ఆదోనిలో టిడిపి భారీ మెజార్టీతో విజయం సాధించాలన్నారు.

## గ్రంథాలయానికి గుణవర్ధన్‌రావు పుస్తకాల బహుకరిణ

**బనగానపల్లె,మార్చి17,ప్రభాతవార్త:** పట్టణంలోని బనగానపల్లె శాఖ గ్రంథాలయానికి గుణవర్ధన్‌రావు దాదాపు రూ.8వేలు విలువ చేసే 88 పుస్తకాలు గ్రంథాలయానికి ఆదివారం బహుకరించారు.ఇందులో బైసీపీకి గ్రూప్‌నకు చెందిన పుస్తకాలు,నీట్, ఎయిమ్స్,ఎంసెట్,మెడిసిన్ ఎంట్రెన్స్‌లకు సంబంధించిన వివిధ రకాల పుస్తకాలను అందించారు.విద్యార్థులను ఈ పుస్తకాలను గ్రంథాలయం ద్వారా వినియోగించుకోవాలని గ్రంథాలయాధికారి బషీర్ అహమ్మద్ తెలియజేశారు.

## శ్రీగిరిలో వైభవంగా పల్లకీ సేవ



**శ్రీశైలంప్రాజెక్టు,మార్చి17,ప్రభాతవార్త :** శ్రీశైల మహాపుణ్యక్షేత్రంలో లోక కల్యాణం కోసం దేవస్థానం ఆదివారం రాత్రి శ్రీస్వామిఅమ్మవార్లకు పల్లకీ సేవ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ పల్లకీ ఉత్సవం ప్రతి ఆదివారం,పౌర్ణమి మరియు మూల నక్షత్రం రోజులలో దేవస్థాన సేవగా(సర్కారి సేవగా) జరిపించబడుతోంది.ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠించారు.తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతి పూజ జరిపించబ డింది.అనంతరం శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో వేంచేబు చేయించి శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు జరిపించబడ్డాయి.

## నిత్యన్నదాన వితరణ పథకంనకు దాతలు విరాళం

**శ్రీశైలంప్రాజెక్టు,మార్చి17,ప్రభాతవార్త :** శ్రీశైలం మహాపుణ్యక్షేత్రంలో దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యన్నదాన వితరణ పథకంనకు ప్రకాశం జిల్లా వాస్తవ్యులు ఎన్.మురళీకృష్ణ అనుదాత రూ.1,00,116/-ల విరాళమును పర్యవేక్షకురాలు హిమబిందుకు అందజేసారు.ముందుగా శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించుకోని అనంతరం దాత విరాళంను అందజేసారు.తదుపరి దాతలకు శ్రీస్వామివార్ల శేషవస్త్రాలతో సత్కరించి లడ్డూ ప్రసాదాలను దాతకు అందజేసారు.

## శ్రీ సద్గురు హరినారాయణ తాత 35వ ఆరాధన మహోత్సవం

**ఆస్పరి,మార్చి 17,ప్రభాతవార్త :** మండల పరిధిలోని హలిగేర గ్రామంలో శ్రీశ్రీశ్రీ సద్గురు హరినారాయణ తాత 35వ ఆరాధన మహోత్సవాన్ని గ్రామ పెద్దల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. నేడు 18న సోమవారం ఉదయం ఆలయంలో ప్రత్యేక పూజలు,రాత్రి 9గంటలకు భజన కార్యక్రమం,19న మంగళవారం ఉదయం 6గంటలకు స్వామి వారికి పాలాభిషేకం,పుష్పాభిషేకం,ఆకులపూజ,మంగళారతి పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు. సాయంత్రం 6గంటలకు దర్గా జెండా ఆవిష్కరణ చేస్తారు. గోధూళి లగ్నం నందు ప్రభోత్సవాన్ని(రథోత్సవం) మేళతాళాలతో భక్తుల మధ్య లాగుతారు. విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారు. స్వామి వారి ఆరాధన మహోత్సవం సందర్భంగా శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి నాటక ప్రదర్శన నిర్వహించారు.

## డిఎస్‌సి పరీక్షలు ఎన్నికల తర్వాత నిర్వహించాలి

**హొళగుంద,మార్చి 17,ప్రభాతవార్త :** డిఎస్‌సి పరీక్షలు ఎన్నికల తర్వాత నిర్వహించాలని డిఎస్‌సి అభ్యర్థులు ఏపి రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముకేష్ కుమార్ మీనాను కోరారు. శుక్రవారం వారు మాట్లాడుతూ గత ఐదేళ్ల నుంచి డిఎస్‌సి(టిఆర్‌టి) పరీక్షలు నిర్వహించకుండ ఈ ప్రభుత్వం సరిగ్గా ఎన్నికల కోడ్ అమలులో ఉన్న సమయంలో హడావుడిగా పరీక్షలు నిర్వహించేందుకు సిద్ధమైందన్నారు. రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్న సమయంలో డిఎస్‌సి పరీక్ష నిర్వహించడం వలన మేము ఒకవైపు డిఎస్‌సి పరీక్షకు ఒత్తిడి వాతావరణంలో ప్రిపేర్ అవుతాం కానీ స్వచ్ఛంధంగా ఎన్నికల ప్రక్రియలో పాల్గొనలేమన్నారు. దానివలన రాజ్యాంగం కల్పించిన పౌర హక్కులు,విధులను వినియోగించుకునే అవకాశాన్ని కోల్పోతామన్నారు. దీంతో 10లక్షల డిఎస్‌సి అభ్యర్థులు,మా కుటుంబ సభ్యులు అనగా 40లక్షల ఓట్లు ప్రభావితం అవుతాయన్నారు. కావున మార్చి 30 నుంచి ఏప్రిల్ 30వ తేదీ మధ్య జరగబోయే ఏపి డిఎస్‌సి పరీక్ష షెడ్యూల్ ఎన్నికల తర్వాత నిర్వహించాలని ఏపి రాష్ట్రవ్యాప్త డిఎస్‌సి అభ్యర్థులు కోరుతున్నారు.

## వెలుర్తి మండలంలో సాయుధబలగాలతో కవాతు



**వెల్దుర్తి,మార్చి17,ప్రభాతవార్త :** భారత ఎన్నికల సంఘం ఆదేశాలతో దేశంలో లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి మార్చి16న షెడ్యూల్ విడుదల చేసిన విషయం తెలిసిందే.2024 సార్వత్రిక ఎన్నికలను ఏడుదశల్లో నిర్వహించనున్నట్లు ప్రకటన రావడంతో ఎన్నికల కోడ్ అమలులో ఉందని వెల్దుర్తి సర్కిల్ సిఐ సురేష్‌కుమార్‌రెడ్డి అన్నారు.మండలంలోని చెరుకులపాడు,బొమ్మిరెడ్డిపల్లి,అల్లుగుండు,మల్లెపల్లి,వెల్దుర్తి తదితర గ్రామాల్లో లోక్‌సభ,అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కేంద్ర సాయుధ బలగాలతో వెల్దుర్తి సిఐ సురేష్‌కుమార్‌రెడ్డి,వెల్దుర్తి ఎస్సై చంద్రశేఖర్‌రెడ్డి,పోలీస్‌సిబ్బందితో కలిసి ఆదివారం మార్చ్‌ఫాస్ట్(కవాతు) చేశారు.ఈ సందర్భంగా సిఐ సాయుధబలగాల అధికారి మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యమన్నారు.రానున్న ఎన్నికల్లో ఎవరు గొడవలకు దిగరాదన్నారు.అసాంఘిక కార్యకలాపాల జోలికి వెళ్లవద్దని ప్రజలకు సూచించారు.చిన్న సమస్య తలెత్తితే తమకు సమాచారం ఇవ్వాలన్నారు.కోడ్ నిబంధనల మేరకు నడుచుకోవాలన్నారు.ఎవరైనా ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు.ఈ కార్యక్రమంలో సిఐ,ఎస్సై,పోలీస్‌సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శాంతియుత ఎన్నికల నిర్వహణకు ప్రతిఒక్కరు సహకరించాలి - ఎస్ఐ తిమ్మారెడ్డి

**సిబెళగల్,మార్చి17,ప్రభాతవార్త:** వచ్చే సార్వత్రిక ఎన్నికలు శాంతియుతంగా జరగడానికి రాజకీయ పార్టీలు,ప్రజా సంఘాలు,అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని సిబెళగల్ ఎస్ఐ తిమ్మారెడ్డి అన్నారు.ఆదివారం మండల కేంద్రమైన సిబెళగల్‌తోపాటు సమస్యాత్మక గ్రామాలైన కంబందహాల్,పోలకల్ గ్రామాల్లో పెద్దఎత్తున పోలీసు కవాతు నిర్వహించారు.బీఎస్ఎఫ్ పోలీసులతో కలిసి ఎస్ఐ తిమ్మారెడ్డి ఆయా గ్రామాల్లోని వీధుల్లో పోలీసు కవాతు చేపట్టారు.వచ్చే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఎటువంటి గొడవలు,ఘర్షణలు తలెత్తకుండా ముందుజాగ్రత్త చర్యలు చేపడుతున్నట్లు ఎస్ఐ తిమ్మారెడ్డి పేర్కొన్నారు.ఎన్నికల్లో ప్రజలు ఎవరి ఓటుహక్కును వారు వినియోగించుకోవాలని ఎవరికి భయపడాల్సిన అవసరంలేదని తెలిపారు.గ్రామాల్లో ప్రజలు ఎటువంటి ఘర్షణలకు పాల్పడకూడదని ప్రజల శాంతియుత జీవనానికి ఇబ్బందులు కలిగిస్తే అటువంటి వారి పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గుమ్మడాపురం విద్యార్థి బస్సును ఎర్రమఠం వరకు పోడిగించాలి



**కొత్తపల్లి,మార్చి17,ప్రభాతవార్త :** మండలంలోని విద్యను అభ్యసించడానికి వస్తున్న విద్యార్థులకు ఒంటి పూట పాఠశాలలు ఉండటం వలన మధ్యాహ్న సమయంలో ఎర్రమఠం విద్యార్థి బస్సు లేనందువల్ల పెద్ద గుమ్మడాపురం విద్యార్థి బస్సును ఎర్రమఠం వరకు పోడిగించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా వైస్ ప్రెసిడెంట్ కే.దినేష్ కుమార్ అన్నారు. ఆయన ఆదివారం ఏపీయస్ఆర్టీసీ డీపో సిఐ కంట్రోల్ షఫీఉల్లా కు భారతవిద్యార్థి ఫేడరేషన్ ఎస్ఎఫ్ఐ తరపున వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అయా గ్రామాలనుంచి విద్యను అభ్యసించడానికి వస్తున్న విద్యార్థులకు విద్యార్థి బస్సు లేనందువలన విద్యను అభ్యసించే పరిస్థితి లేదన్నారు.వేసవికాలం రావడంలో ఎండలు ఎక్కువగా ఉండటం వలన బస్సు సౌకర్యం లేకపోవడం వలన ఏడు కిలోమీటర్లు నడుచుకుంటూ వేళ్లాల్సిన పరిస్థితి ఉందన్నారు.కావున పెద్ద గుమ్మడాపురం విద్యార్థి బస్సును ఎర్రమఠం వరకు పోడిగించాలని కొరారు.అలాగే మారుమూల ప్రాంతం నుంచి వచ్చి వదవ తరగతి పబ్లిక్ పరీక్షలు రాస్తున్న విద్యార్థులందరు ఉదయం,మధ్యాహ్నం ఏపీయస్ఆర్టీసీ బస్సులను వినియోగించుకోవాలని కొరారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీ మహత్మ బడేసాహెబ్ స్వామికి నాయకుల ప్రత్యేక ప్రార్థనలు



**గోనెగండ్ల మార్చి 17 ప్రభాతవార్త** మండల పరిధిలోని గంజహళ్లి గ్రామంలో వెలసిన మహత్మ బడేసాహెబ్ స్వాముల 330వ ఉరుసు మహోత్సవం కార్యక్రమంలో వైసీపీ జిల్లా నాయకులు కర్నూలు ఎంపీ అభ్యర్థి బివై రామయ్య,ఎమ్మిగనూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీమతి బుట్టా రేణుక సందర్శించుకొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించుకున్నారు.అలాగే స్వామి వారికి మొక్కులు చెల్లించారు.అనంతరం స్వామి వారి పీఠాధిపతులు శాలువ కప్పి స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్వి మోహన్‌రెడ్డి,బుట్టా శివనీలకంఠ,తనయుడు బుట్టా ప్రతూల్,సింగిల్ విండో అధ్యక్షుడు తిరుమలరెడ్డి,మహేష్‌రెడ్డి,మండల వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## ఉరుకుంద ఈరన్నస్వామి ఆలయ పరిసరాల్లో చలువ పందిళ్లు ఏర్పాటు



**కౌతాళంరూరల్, మార్చి17, ప్రభాతవార్త;** మండలంలోని ప్రసిద్ధిగాంచిన ఉరుకుంద ఈరన్నస్వామి పుణ్యక్షేత్రం పరిసర ప్రాంతాల్లో స్వామివారి దర్శనార్థం వచ్చే భక్తుల సౌకర్యార్థం దేవస్థాన పరిసర ప్రాంతాల్లో చలువ పందిళ్లు వేయించినట్లు ఆలయ సూపరింటెండెంట్ రామ్మోహన్ ఆదివారం తెలిపారు. అలాగే దేవస్థాన గోశాలకు కర్ణాటక భక్తాదులు ఆరు ట్రాక్టర్ల పశుగ్రాసం విరాళంగా ఇచ్చారని చెప్పారు.

## వైసీపీ గెలుపు ప్రతిఒక్కరి గెలుపు - కర్నూలు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఇంతియాజ్



**కర్నూలుకలెక్టరేట్,మార్చి17,ప్రభాతవార్త:** వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలతో లబ్ధిపొందిన ప్రతిఒక్క లబ్దిదారుడు సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్ జగన్‌హన్‌రెడ్డి ప్రభుత్వాన్ని గెలిపించాలని వైసీపీ గెలుపు ప్రజల గెలుపుగా ఉంటుందని కర్నూలు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఏ.ఎం.డి.ఇంతియాజ్ తెలిపారు.ఆదివారం కర్నూలులోని బీఏఎస్ ఫంక్షన్‌హాల్ నందు వైసీపీ వైద్య విభాగం ఆధ్వర్యంలో వైసీపీ మద్దతుదారులైన డాక్టర్లతో సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి వైసీపీ వైద్య విభాగం జోనల్ ఇన్‌చార్జ్ జి.హరికృష్ణారెడ్డి అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కర్నూలు పార్లమెంట్ సమన్వయకర్త మరియు కర్నూలు జిల్లా వైసీపీ అధ్యక్షులు బి.వై.రామయ్య,కర్నూలు సమన్వయకర్త ఏఎండి ఇంతియాజ్,కోడుమూరు సమన్వయకర్త డాక్టర్ ఆదిమూలపు సతీష్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎండి ఇంతియాజ్ మాట్లాడుతూ వైద్య రంగంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విప్లవాత్మకమైన మార్పులు తెచ్చిందని ప్రతి గ్రామంలోను ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు,మండల,డివిజన్ కేంద్రాల్లో సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రులు,రాష్ట్ర వ్యాప్తంగా ఏడు మెడికల్ కాలేజిలను ఏర్పరిచి రాబోయే తరాలకు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మార్గదర్శకంగా నిలిచారని ఆంధ్రప్రదేశ్‌ను సంపూర్ణ ఆరోగ్యాం ధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దాలని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కార్యాచరణ చేస్తున్నారని ఆయనకు తోడుగా ప్రతి వైద్య విభాగానికి సంబంధించిన డాక్టర్లు సహకరించాలని వైఎస్సార్ ప్రభుత్వ ఏర్పాటులో వైద్యుల పాత్ర కీలకమని మీ యొక్క సహాయ సహకారాలు మాకు ఉండాలని వైద్య రంగంలో ఉన్న ప్రతిఒక్కరు రాబోయే ఎన్నికల్లో వైసీపీ గెలుపునకు కృషి చేయాలని ఆయన కోరారు.

## గ్రామాల్లో అలజడులు సృష్టిస్తే కఠిన చర్యలు



**కొలిమిగుండ్ల,మార్చి17,ప్రభాతవార్త:** ప్రశాంతంగా ఉన్న గ్రామాల్లో ఘర్షణలకు పాల్పడి అలజడులు సృష్టిస్తే కఠిన చర్యలు చేపడతామని కొలిమిగుండ్ల సీఐ గోపినాథ్‌రెడ్డి హెచ్చరించారు.ఆదివారం కొలిమిగుండ్ల మండలం బెలుం,బెలుం శింగవరం గ్రామాల్లో ప్రత్యేక పోలీసు బలగాలతో మార్చ్‌ఫాస్ట్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఆయా గ్రామాల్లోని ప్రధాన వీధుల్లో సీఐ గోపినాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు పర్యటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి ప్రతిఒక్కరు సహకరించి కృషి చేయాలని సూచించారు.ప్రతి వ్యక్తి స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవడానికి ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా కృషి చేస్తామని సీఐ గోపినాథ్‌రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుళ్లు నరసింహులు,రాజ్‌భాస్కర్,పోలీసులు,ప్రత్యేక పోలీసు బలగాలు పాల్గొన్నారు.

## టీడీపీలోకి భారీగా వలసలు



**సిబెళగల్,మార్చి17,ప్రభాతవార్త:** సిబెళగల్ మండలంలో తెలుగుదేశం పార్టీలోకి ఆయా గ్రామాల ప్రజలు భారీ సంఖ్యలో ఆదివారం చేరారు.టీడీపీ మండల కన్వీనర్ తిమ్మప్ప,మీసేవ రామకృష్ణల ఆధ్వర్యంలో మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన సుమారు 380 మంది డి.విష్ణువర్ధన్‌రెడ్డి సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు.ఈ మేరకు విష్ణువర్ధన్‌రెడ్డి పార్టీలో చేరిన వారందరికి తేదేపా కండువాకప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ముందుగా తిమ్మప్ప,రామకృష్ణల ఆధ్వర్యంలో మండల కేంద్రమైన సిబెళగల్ నుండి భారీ కాన్వాయ్‌తో కర్నూలుకు చేరుకుని అక్కడ విష్ణువర్ధన్‌రెడ్డి నివాసంలో తేదేపాలో చేరారు.ఈ సందర్భంగా టీడీపీ మండల కన్వీనర్ తిమ్మప్ప మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రకటించిన సూపర్‌సిక్స్ పథకాలతో రాష్ట్రంలోని పేదలందరికి మేలు జరుగుతుందన్నారు.పరిపాలనలో అనుభవం ఉన్న చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం తిరిగి అభివృద్ధి పథంలోకి వెలుతుందన్నారు.అలాగే మీసేవ రామకృష్ణ మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వంలో ప్రజలు స్వేచ్ఛగా తమ అభిప్రాయాలు చెప్పేందుకు భయపడాల్సి వస్తుందన్నారు.రాష్ట్రంలోని బీసీ,ఎస్సీ,ఎస్టీల పై దాడులు పెరిగిపోయాయని వారి పై అక్రమ కేసులు బనాయిస్తు వేధిస్తున్నారని ఆయన ఆరోపించారు.ప్రస్తుత ప్రభుత్వ పాలన పై ప్రజలు విసిగు చెందారని ఈ ప్రభుత్వంలో ధరలు ఆకాశన్నంటి సామాన్య,మధ్యతరగతి,పేదవారు జీవించడం కష్టతరంగా మారిందన్నారు.విద్యుత్,ఆర్టీసీ చార్జీలు విపరీతంగా పెంచారని దీంతో సామాన్యుడు జీవనం సాగించేందుకు ఇబ్బందిగా మారిందన్నారు.రాష్ట్రంలో ఇసుక ధరలు పెరిగిపోయి సామాన్యుడు ఇంటి నిర్మాణం చేసుకోవాలంటేనే భయపడే పరిస్థితి ఉందని దీంతో ఆ రంగం పై ఆధారపడి జీవనం సాగిస్తున్న బేల్‌దార్లు,మేస్త్రీలు పనులు లేక జీవనం కష్టంగా మారి పక్క రా ష్ట్రాలకు వలస వెలుతున్నారని ఆయన అన్నారు.టీడీపీ ప్రకటించిన సూపర్‌సిక్స్ పథకాలతో పేద,సామాన్య,మధ్య తరగతి ప్రజలతోపాటు రైతులకు మేలు జరుగుతుందన్నారు.వచ్చే ఎన్నికల్లో టీడీపీకి ఓటువేసి చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిగా చేసుకోవడంతోపాటు కోడుమూరు నియోజకవర్గ ఎమ్మెల్యేగా బొగ్గుల దస్తగిరిని గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండలంలోని టీడీపీ నాయకులు,కార్యకర్తలు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో గొడవలు సృష్టిస్తే సహించేది లేదు

:-మంత్రాలయం ఎస్ఐ గోపినాథ్

**నూగూరు(మంత్రాలయం),మార్చి 17,ప్రభాతవార్త:** మంత్రాలయం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆయా గ్రామాల్లో ప్రజలు ఏ ఎవరైనా గొడవలు సృష్టిస్తే ఎంతమాత్రం సహించేది లేదని మంత్రాలయం ఎస్ఐ గోపినాథ్ అన్నారు.ఆదివారం మండల పరిధిలోని నూగూరు గ్రామ ప్రజలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దొంగతనాలను అరికట్టాలి సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమన్నారు.రోడ్డు భద్రత నియమాలను పాటించి రోడ్డు ప్రమాదాల బారినుండి తమ విలువైన ప్రాణాలను కాపాడుకోవాలని పేర్కొన్నారు.ఆన్‌లైన్ మోసాలపట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు.రాబోయే ఎన్నికల సీజన్‌లో ప్రజలు ప్రభుత్వం అమలు చేసే నియమ నినబంధలను తప్పక పాటించాలన్నారు.ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గోపినాథ్,అంజి,చిన్న ఈరన్న,దివాకర్,సురేష్,దేవదానం,ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాదంలో సర్వంకోల్పోయిన కుటుంబానికి చేయూత

**బండిఆత్మకూరు, మార్చి 17, ప్రభాతవార్త:** మండలంలోని పార్నపల్లె గ్రామంలో ఈనెల 8న జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన కడపటింటి మార్కొండేయులు భార్య మార్తమ్మకు వెలుగు సిసి సుబ్బయ్య, సిబ్బంది చేయూత అందించారు. మానవతా దృక్పదంతో మార్తమ్మకు బియ్యం, నూనె, కందిబేడలు కొంత నగదు ఆర్థికసాయం అందజేశారు.మార్తమ్మ కుటుంబానికి ఆర్థికసాయం చేసిన సుబ్బయ్యకు ప్రజాసంఘాల నాయకులు, డేవిడ్, రత్నమయ్యలు కృతజ్ఞతలు తెలిపారు.

## పౌరసత్వ సవరణ చట్టంను వ్యతిరేకిస్తూ సదస్సు

**నంద్యాల, 17 మార్చి, ప్రభాతవార్త:** కేంద్రంలోని భాజపా ప్రభుత్వం తీసుకొచ్చిన పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ)ను వ్యతిరేకిస్తూ ఆదివారం సదస్సు నిర్వహించారు. నంద్యాల పట్టణంలోని అబుల్ కలాం ఆజాద్ షాదీఖానాలో నిర్వహించిన సదస్సులో సీపీఎం, సీపీఐ(ఎంఎల్), కాంగ్రెస్, ఆవాజ్, ప్రజాస్వామ్య లౌకిక ఐక్యవేదిక, జమాతే ఇస్లామిక్ హింద్, ఐయుఎంఎల్, క్రిస్టియన్ జేఏసీ, ముస్లిం హక్కుల పోరాటసమితి, జాను జాగో, వెల్ఫేర్ పార్టీ తదితర పార్టీలు పాల్గొన్నాయి. సదస్సులో సంఘాలు, పార్టీల నాయకులు మాట్లాడుతూ ఎన్నిల్లో లబ్ధి పొందేందుకు భాజపా ప్రభుత్వం సీఏఏను తీసుకొచ్చినట్లు స్పష్టం అవుతుందన్నారు. పౌరసత్వాన్ని మతపరమైన గుర్తింపుతో ముడిపెట్టడం ద్వారా రాజా ్యంగంలో పొందుపరిచిన లౌకిక సూత్రాన్ని సీఏఏ ఉల్లంఘిస్తుందన్నారు. పొరుగు దేశాల నుండి వచ్చే ముస్లింల పట్ల వివక్షపూరిత విధానాన్ని అమలు చేసేలా ఉన్నాయని ముఖ్యంగా ముస్లిం మూలాలు ఉన్న పౌరుల్ని లక్ష్యంగా చేసుకుంటారనే భయాందోళనలను పెంచుతోందనా ్నరు. సీఏఏను తమిళనాడు, కేరళ, ఢిల్లీ, పశ్చిమబెంగాల్ రాష్ట్రాలు వ్యతిరేకించాయని ఏపీలో కూడా సీఏఏను వ్యతిరేకించాలన్నారు. సీఏఏను ఆమోదించి నాలుగేళ్ల తర్వాత ఎన్నికలకు ముందు భాజపా ఈ చట్టంను తీసుకురావడం అంటే తమ ప్రయోజనాల కోసమేనని, కేంద్ర ప్రభుత్వం సీఏఏను రద్దు చేసేవరకు కలిసికట్టుగా పోరాడుతామని వారు పేర్కొన్నారు. ఈ సదస్సులో అబ్దుల్ సమద్, రమేష్‌కుమార్, మోహన్‌రావు, దాసరి చింతలయ్య, ఎన్.శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయంలో భక్తులకు ఆర్వో ప్లాంట్ కొరకు లక్ష విరాళం

**బనగానపల్లె,మార్చి17,ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని టంగుటూరు గ్రామంలో వెలసిన శ్రీ పెద్దమ్మ తల్లి మీద భక్తితో అన్నదాన సత్రంలో అన్నప్రసాదం స్వీకరించే భక్తుల కొరకు శుద్ధజలం(ఫిల్టర్ నీరు) అందించాలనే ఉద్దేశ్యంతో నంద్యాల మండలం హైస్కూల్ కొట్టాల గ్రామానికి చెందిన ముక్కు చిన్న తిరుపతిరెడ్డి,తిరుపతమ్మ దంపతుల కుమారులు శేషిరెడ్డి,శేఖర్‌రెడ్డి,శివారెడ్డిలు వీరి కుటుంబ సభ్యులు ఆర్వో ప్లాంట్ కొరకు లక్ష రూపాయలను బ్యాంకు జమ చేసినందుకు వారికి,వారి కుటుంబ సభ్యులకు శ్రీ పెద్దమ్మ తల్లి ఆశీస్సులతోపాటు కమిటీ వారి తరుపున రామగంగిరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## నేడు వాహనాల వేలం - సెబ్ సీఐ జోగేంద్ర

**బనగానపల్లె,మార్చి17,ప్రభాతవార్త:** బనగానపల్లె సెబ్ స్టేషన్ పరిధిలో వివిధ ఎక్సైజ్ కేసుల్లో పట్టుబడిన వాహనాలను నేడు సోమవారం ఉదయం 11గంటలకు నంద్యాల ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్ రామమోహన్‌రెడ్డి ఆధ్వర్య ంలో వేలం వేయనున్నట్లు బనగానపల్లె సెబ్ సీఐ వై.జోగేంద్ర తెలిపారు.వేలం పాల్గొనదలచిన వారు ఆధార్ కార్డు,పాన్ కార్డుతో రావాలని మరియు రూ.3వేలు డిపాజిట్ చేయాల్సి ఉంటుందని మరిన్ని వివరాలకు సెబ్ కార్యాలయంలో సంప్రదించాలని సీఐ వెల్లడించారు.

## క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న ఖాదర్‌బీకి యువనేత కాటసాని ఓబుళరెడ్డి ఆర్థిక సహాయం



**బనగానపల్లె,మార్చి17,ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని బిసి కాలనీ బాలికల హైస్కూల్ వద్ద క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న ఖాదర్‌బీ అనే మహిళకు బనగానపల్లె నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ యువతనేత కాటసాని ఓబుళరెడ్డి పరామర్శించి క్యాన్సర్ రోగ ప్రాథమిక చికిత్స కొరకు రూ.25వేలు ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో బిసి కాలనీకి చెందిన వైసీపీ నాయకులు వెంకటేశ్వర్లు గౌడ్(దేవుడు),రసూల్,శబ్బాన్,ఏసబ్ ముక్తియార్,మహమ్మద్ ఉస్సేన్,పాపిరెడ్డి సుదర్శన్‌రెడ్డి,అత్తార్ అఖిల్ ఉసేన్,కోనేటి దుర్గా తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న వైసీపీ యువనేత కాటసాని ఓబుళరెడ్డి

**బనగానపల్లె,మార్చి17,ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని దొరకోటలో గల షియా మజీద్‌లో రంజాన్ మాసం సందర్భంగా ఇఫ్తార్ విందు నిర్వహించారు.ఈ విందులో బనగానపల్లె నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ యువనేత కాటసాని ఓబుళరెడ్డి పాల్గొని మాట్లాడుతూ పవిత్ర ఖురాన్ దివి నుంచి భూమి మీదకు వచ్చిన నెల పవిత్ర రంజాన్ నెల అని నెలరోజులపాటు ముస్లింలు ఎంతో కఠినమైన ఉపవాస దీక్షలు నిర్వహిస్తారన్నారు.మత గురువు మౌలానా తశఖుర్ ఉసేన్ శాలువకప్పి పూలమాలతో సత్కరించారు.అనంతరం ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో వైసీపీ మైనార్టీ నాయకులు సజ్జాత్ ఉసేన్,నాసర్ ఉసేన్,అత్తార్ అఖిల్ ఉసేన్,ముర్తుజా,బాషా పాల్గొన్నారు.

## టిడిపితోనే రాష్ట్ర భవిష్యత్తు



**బండిఆత్మకూరు, మార్చి 17, ప్రభాతవార్త:** టిడిపితోనే రాష్ట్ర భవిష్యత్తు ఉంటుందని టిడిపి నాయకులు మదన్‌భూపాల్, బలరాముదులు అన్నారు. ఆదివారం మండలంలోని కడమలకాల్వ గ్రామంలో శ్రీశైలం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బుడ్డా రాజశేఖర్‌రెడ్డి ఆదేశాల మేరకు శంఖారావం సూపర్ సిక్స్ పథకాలపై ఇంటింటికి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈసందర ్భంగా టిడిపి నాయకులు మదన్‌భూపాల్ మాట్లాడుతూ రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రాష్ట్రం అన్నిరంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. యువతకు, మహిళలకు, అణగారిన వర్గాలకు టిడిపి అండగా నిలిచిందని తెలిపారు. వైసీపీ అధికారంలో వున్నా ఐదు సంవత ్సరాల్లో ప్రజాసంక్షేమం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి గాలికి వదిలేశారని అపద్దపు హామీలతో అధికారంలోకి వచ్చి ఇచ్చిన హామీలను నెరవేర్చలేదన్నారు. ఒకసారి అవకాశం ఇచ్చినందుకే రాష్ట్రాన్ని అధోగతిపాలుచేశారని జరగబోయే ఎన్నికల్లో చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేసుకుందామని వారు కోరారు. ఈకార్యక్రమంలో శ్రీనివాసులు, మల్లిఖార్జున, ఎల్లయ్య, పుష్పరాజ్, మురళీ, సురేష్, గౌండా వలి తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి మాటే మరచిన వైసీపీ ప్రభుత్వం

**నంద్యాల, 17 మార్చి, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని వైసీపీ ప్రభుత్వం అభివృద్ధి మాటే మరిచిపోయిందని నంద్యాల టీడీపీ జిల్లా కార్యదర్శి ఎన్ఎండీ.ఫిరోజ్ పేర్కొన్నారు. నంద్యాల పట్టణంలోని 38వ వార్డు పరిధిలోని వైసీపికి చెందిన 100కుటుంబాలు వార్డు ఇంచార్జి తాటికొండ బుగ్గరాముడు ఆధ్వర్యంలో ఆదివారం వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరగా వీరికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఫిరోజ్ ఆహ్వానించారు. ఈసందర్భంగా ఫిరోజ్ మాట్లాడుతూ వైసీపీ పాలనపై ప్రజలు విరక్తి చెందారని రాబోయే ఎన్నికల్లో వైసీపీకి బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. వైఎస్‌నగర్‌లో ఎలాంటి అభివృద్ధి చేపట్టలేదని, రోడ్లు, మురికికాల్వల నిర్మాణాలు సగంలోనే ఆపివేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. ఇళ్ల నిర్మాణాలు చేపట్టిన వారికి సబ్సిడీ రుణాలు ఇవ్వలేదని, వీధిదీపాలు ఏర్పాటు చేయలేదన్నారు. తెదేపా అధికారంలోకి రాగానే వైఎస్ఆర్ నగర్‌లో అవసరమైన మౌలిక సదుపాయాలైన రోడ్లు, కాల్వలు, వీధిదీపాలు, నీటి కొళాయిల ఏర్పాటు చేస్తామని ఫిరోజ్ హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో దేరాకుల వెంకటేశ్వర్లు, జంబులయ్య, వడ్డే నాగేంద్ర, ఇమామ్ హుస్సేన్, తాటికొండ మహేష్‌బాబు, రమేష్‌రెడ్డి, విజయ్, జనసేన నాయకులు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల కోడ్ నిబంధనలు పాటించాలి - ఎంపిడివో



**కొలిమిగుండ్ల,మార్చి17,ప్రభాతవార్త:** వచ్చే సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినందున ప్రతి ఒక్కరు ఎన్నికల కోడ్ నిబంధనలను పాటించాలని కొలిమిగుండ్ల ఎంపిడివో సాయికృష్ణ పేర్కొన్నారు.ఈ మేరకు ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ప్రధాన రాజకీయ పార్టీలకు సంబంధించిన ప్లెక్సీలు,గోడపత్రికలు,విగ్రహాలు, బోర్డులు కనపడకుండా మూసివేయాలని ఆయా గ్రామాలకు చెందిన సిబ్బందిని ఆదేశించారు.ప్రధాన వీధులు,ప్రభుత్వ ఆస్తులకు సంబంధించిన వాటి పై ఎటువంటి రాజకీయ పార్టీలకు సంబంధించిన ప్రచారాలు చేపట్టకూడదని పేర్కొన్నారు.ఎంపిడివో ఆదేశాల మేరకు ఆయా గ్రామాలకు చెందిన పంచాయతీ సిబ్బంది గ్రామాల్లోని అభివృద్ధి శిలాఫలకాలకు సంబంధించి,విగ్రహాలకు సంబంధించి మూసివేసే కార్యక్రమాన్ని చురుగా చేపడుతున్నారు.ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చర్యలు చేపట్టనున్నట్లు ఎంపిడివో సాయికృష్ణ హెచ్చరించారు.

SRISAILA DEVASTHANAM

శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్ల దేవస్థానం
శ్రీశైలం - 518101, నంద్యాల జిల్లా.

ఇ-ప్రొక్యూర్ మెంట్ స్వల్ప కాలిక టెండరు ప్రకటన

ఆర్.సి.నెం.హెచ్2/4563/2023 తేది:28.02.2024.

శ్రీశైల దేవస్థానము ఉచిత అల్లోపతి వైద్యాశాలకు అవసరమైన మందులు రెండు సంవత్సరముల కాలపరిమితికి సరఫరా చేయుటకు ఇ-ప్రొక్యూర్ మెంట్ ద్వారా స్వల్ప కాలిక టెండర్లు పిలువడమైనది. మిగతా వివరములకు తేది:18.03.2024 నుండి ఇ-ప్రొక్యూర్‌మెంట్ వెబ్ సైట్ www.apeprocurement.gov.in మరియు https://tender.apeprocurement.gov.in నందు మరియు సహాయ కార్యనిర్వహణాధికారి వారి ఫోన్ నెం. 9490275666 ద్వారా తెలుసుకోనవచ్చును.

డి.పెద్దిరాజు, డిప్యూటి కలెక్టర్ మరియు కార్యనిర్వహణాధికారి

## ప్రశాంతంగా ఏపీపీఎస్సీ గ్రూప్-1 ప్రిమిలినరీ పరీక్షలు



**నంద్యాల విద్య, మార్చి 17, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రమైన నంద్యాలలో ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీసు కమిషన్ ప్రిమిలినరీ గ్రూప్-1 పరీక్షలు ఆదివారం ప్రశాంతంగా జరిగాయి. జిల్లాలో 7 పరీక్షా కేంద్రాల్లో 3645 మంది అభ్యర్థులు ధరఖాస్తు చేసుకున్నారు. పట్టణంలోని గుడ్‌షెప్పర్డ్ ఇంగ్లీషు మీడియం స్కూల్ రామకృష్ణ డిగ్రీ, నేషనల్ డిగ్రీ, ఆర్‌జిఎం ఇంజనీరింగ్ కళాశాల, శాంతిరాం ఇంజనీరింగ్ కళాశాలల్లో పరీక్షలు అభ్యర్థులను జిల్లా కలెక్టరు డా.కె శ్రీనివాసులు, జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డిలు అకస్మికంగా తనిఖీ చేపట్టారు. పరీక్షలు రాస్తున్న అభ్యర్థులను గమనించారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా పరీక్షలకు ముందుగానే హాల్‌లోకి వెళ్లే అభ్యర్థులను ముందుగా చెకింగ్ చేశారు. ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలతో పాటు సెల్‌ఫోన్, వాచీలు లేకుండా వారిని పరీక్షా హాలులోకి పంపారు. పరీక్షలు ఉదయం 10 నుంచి 12 గంటల వరకు మధ్యాహ్నం 2 గంటల నుండి 4 గంటల వరకు నిర్వహించారు. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేశామన్నారు. పటిష్టమైన పోలీస్ బందోబస్తు మధ్య పరీక్షలు నిర్వహించారు. పరీక్షా కేంద్రాల సమీపంలో ఉన్న జిరాక్స్ సెంటర్లను మూసివేయించారు.

## నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉంటానని రుజువు చేసిన విరుపాక్షి

:- ఆలూరు వైసిపి ఇంచార్జ్ విరుపాక్షి



**ఆలూరు, మార్చి 17, ప్రభాతవార్త :** ఆలూరు వైసిపి ఇంచార్జ్ బి విరుపాక్షి నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉంటానని మరోసారి రుజువు చేశారని సర్పంచ్ మౌలా అన్నారు. ఆదివారం మండల పరిధిలోని హత్తి బెళగల్, అగ్రహారం గ్రామానికి మధ్య ఉన్న బ్రిడ్జ్, రోడ్డు మరమత్తులకు ఆలూరు వైసిపి ఇంచార్జ్ విరుపాక్షి రూ.1లక్ష విరాళం అందచేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మౌలా మాట్లాడుతూ హత్తి బెళగల్, అగ్రహారం గ్రామానికి మధ్య ఉన్న రోడ్డు అస్తవ్యస్తమై ప్రజల రాకపోకలకు పొలాలకు వెళ్లేందుకు చాలా ఇబ్బందికర పరిస్థితిలో ఉండగా విరుపాక్షి గ్రామపర్యటనకు వచ్చినప్పుడు ప్రజలు, వైసిపి నాయకులు, కార్యకర్తలు తమకు ఉన్నటువంటి ఇబ్బందిని విన్నవించగా హత్తిబెళగల్, అగ్రహారం మధ్య ఉన్న బ్రిడ్జి మరియు రోడ్డు మరమత్తులకు తన సొంత నిధులు రూ.1లక్ష సహాయం చేసినట్లు తెలిపారు. రోడ్డు, బ్రిడ్జి మరమత్తులకు తన సొంత నిధులు ఇచ్చిన విరుపాక్షికి ఎల్లప్పుడు రుణపడి ఉంటామని రాబోయే ఎన్నికల్లో మంచి మెజార్టీని తమ గ్రామం నుంచి ఇస్తామని గ్రామప్రజలు, వైసిపి నాయకులు, కార్యకర్తలు సంతోషం వ్యక్తం చేసి చెప్పడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## 10 తరగతి విద్యార్థులకు పరీక్షలు నేటి నుండే

### పరీక్షలకు 30242 మంది విద్యార్థులు హాజరు

**నంద్యాల, మార్చి 17, ప్రభాతవార్తప్రతినిధి :** రాష్ట్ర వ్యాప్తంగా రాజకీయ నాయకులకు మే 13 పరీక్షలు నిర్వహిస్తామని చీఫ్ కమీషను ప్రకటించగా అయితే 10వ తరగతి విద్యార్థుల తల్లిదండ్రుల కళలకు విద్యార్థులకు అశలకు పరీక్షలు నేటి నుండే ప్రారంభము కానున్నాయి. 10వ తరగతి విద్యార్థులు ఈ పరీక్షలు వారి జీవితాలో వెలుగు నింపేవి. ఇక్కడ ఉత్తీర్ణత సాదిస్తే జీవితతము ఎక్కడ ఎదురుండదు అనేది తల్లిదండ్రుల, విద్యార్థుల నమ్మకము అ నమ్మకమునకు తొలి పరీక్ష నేటి నుండి ప్రారంభమునుంది .అందులో బాగంగా జిల్లాలో విద్యాశాఖ వారి కోసం 134 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసింది.ఇందులో జిల్లా వ్యాప్తంగా 302421 మంది విద్యార్థివిద్యార్థులు తమ అదృష్టమును పరీక్షించుకోనున్నారు. ఇందు బాలురు 16071మంది కాగా బాలికలు 14171 మంది ఉన్నారు ఓటర్లు మాదిరిగనే 10వ తరగతిలో పరీక్షల్లో కూడా వారి శాతమే అదికముగా ఉంది.వీరికి జిల్లా వ్యాప్తంగాఇ నంద్యాలో 24 సెంటర్లు. అళ్లగడ్డఓ 6కేంద్రాలు, అత్మకూరులో 7 సెంటర్లు, బనగానపల్లెలో 8సెంటర్లుబండి అత్మకూరులో 3సెంటర్లు బేతంచెర్లఓ 6 చాగలమఱరలో 3, డోన్ 9కేంద్రాలు, దొర్నిపాడులో 1గడివేములల్లో 2సెంటర్లు గోస్పాడులో4, జూపాడుబంగ్లాఓ 3 కోవెలకుంట్లఓ 3 కొలిమిగుండ్లఓ 4 సెంటర్లు కొత్తపల్లె 2 మహానందిలో 4, నందికూట్కూరులో 8, అవుకులో 3, పగిడాల 3, పాములపాడులో 2 పాణ్యంలో 4, ప్యాపలిలో 6, రుద్రవరములో 2, సంజామలలో 3, శిరువెల్లల్లో 4 శ్రీశైలంలో 3సెంటర్లు, ఉయ్యాలవాడలో 1, వెలుగోడు ఒక సెంటరును ఏర్పాటు చేశామని చెప్పారు. ఈ పరీక్షలు ఎలాంటి మాల్ ప్రాటీస్ జరుగకుండా 24 మంది రూట్ అఫసర్లు 5మంది ప్లేయింగ్ స్క్వాడును నియిమించామని విద్యాశాఖ తెలిపింది.

## విచ్చలవిడిగా ఎర్రమట్టి ఇసుక తవ్వకాలు ..పట్టించుకోని అధికారులు

- ఎర్రమట్టి, ఇసుకాసురులు వంకలు, వాగులను అమ్ముకుంటున్న వైనం
- జాడలేని మైనింగ్ అధికారులు



**చాగలమర్రి, మార్చి17, ప్రభాతవార్త:** అనతికాలంలోనే అందలమెక్కేందుకు మనిషి ఏదో ఒక అక్రమ మార్గాన్ని ఎంచుకుని అక్రమంగా సంపాదించుకునేందుకు ఉరుకులు పరుగులు పెడుతున్నాడు.సంపాదనే ధ్యేయంగా ఎంచుకుని మండలంలో ఉన్న వాగులను, వంకలను కొల్లగొట్టి అక్రమమైన సక్రమంగా సంపాదించుకుంటున్న వైనం చాగలమర్రి మండలంలో చోటు చేసుకుంటుంది.వర్షాలు కురవక భూగర్భ జలాలు రోజు రోజుకు అడుగంటుతున్న కొద్ది ఇసుక బకాసురులు ఎర్ర ఇసుక, ఎర్రమట్టి మండలంలోని చిన్న వంకలు, వాగులను వదిలిపెట్టకుండా వాల్టా చట్టానికి విరుద్ధంగా ఎటువంటి పర్మిషన్లు లేకుండా డబ్బు సంపాదనే ధ్యేయంగా అక్రమ మార్గాలను ఎంచుకున్నారు.మండలంలో నగాళ్లపాడు, పెద్దబోధనం, కలుగొట్లపల్లె, చిన్నవంగలి, మూడురాళ్లపల్లెతండా సమీపంలో వెళ్లే దారిలో బవనాసి వంక, వక్కిలేరువాగు, మండలంలోని చిన్నవంగలి సమీపంలో ఉన్న గుట్టలు తదితర ప్రాంతాల్లో ఉన్న వంకల్లో పదుల ట్రాక్టర్లతో ప్రతిరోజు ఇసుకను, మట్టిని తరలిస్తున్నారు.నగాళ్లపాడు సమీపంలో 44వ జాతీయ రహదారి పై ఉన్న బ్రిడ్జిల వద్ద ఇసుకను బావులు బావులుగా తవ్వేస్తున్నా అధికారులు పట్టించుకోవడంలేదు.కోట్ల రూపాయల వ్యయంతో ప్రభుత్వాలు ప్రజల సౌకర్యార్థం బ్రిడ్జిలను నిర్మిస్తుంటే అక్రమంగా ఇసుక తరలిస్తున్న వారు బ్రిడ్జిల వద్ద ఉన్న పిల్లర్ల వద్ద పెద్ద పెద్ద గోతులుగా జేసీబీలతో తవ్వి ఇసుకను తరలిస్తున్నారు.మారుమూల గ్రామమైనా తండా వాసులకు ఇబ్బందిగా ఉందని ఇటీవలే రూ.4కోట్లతో స్థానిక ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు బ్రిడ్జిని ఏర్పాటు చేయించడం జరిగింది.ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు ప్రజల సౌకర్యాల కోసం బ్రిడ్జిలు నిర్మిస్తున్నప్పటికి అలాంటి బ్రిడ్జిల వద్ద గోతులు గోతులుగా తవ్వడం ఎంతవరకు సమంజసమని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.అక్రమంగా ఇసుకను తరలిస్తున్న వారికి అడ్డుఅదుపు లేకుండా పోయిందని ఈ వ్యవహారమంతా చూస్తూ అధికారులు ఏమి చేస్తున్నారని ప్రజలు, పలువురు విమర్శిస్తున్నారు.అలాగే పట్టణంలో ప్రతిరోజు అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ల వేగానికి అడ్డుఅదుపులేకుండా పోయింది.ఎప్పుడు ఏప్రమాదం సంభవిస్తుందోనని వాహనదారులు, పాదచారులు భయాందోళనకు గురవుతున్నారు.కొన్ని ట్రాక్టర్లను మైనర్ బాలురులు కూడా నడపడడం విశేషం.ఈ తరలిస్తున్న ఇసుక, మట్టి రూ.1500, రూ.1300లకు చాగలమర్రి పరిసర ప్రాంతాల్లో రియల్‌ఎస్టేట్ దారులు కొనుగోలుచేసిన వెంచర్లకు వినియోగిస్తున్నారు.ఆ వెంచర్లకు ఎలాంటి సక్రమమైన అనుమతులు లేకపోయినప్పటికి ఆ వెంచర్లల్లో రోడ్లకు ఈ మట్టిని వాడుతున్నారు.కర్నూలు, కడప, హైదరాబాద్‌లకు చెందిన రియల్టర్లను బోల్తా కొట్టించి మట్టి, ఇసుక అక్రమంగా తోలుతున్న వారు ఎలాగో అలా వారిని ఒప్పించి మట్టిని, ఇసుకను అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు.వీటిని నియంత్రించే అధికారులు మాత్రం ఏమాత్రం పట్టించుకోకపోవడం కొసమెరుపు.ఇప్పటికైనా చర్యలు తీసుకోకపోతే ఎప్పుడొకప్పుడు పెద్ద ప్రమాదాలు సంభవించవచ్చునని పలువురు చర్చించుకుంటున్నారు.ఇసుక ట్రాక్టర్ల వల్ల చిన్న చిన్న ప్రమాద సంఘటనలు జరిగిన సందర్భాలు కూడా ఉన్నాయని ప్రజలు తెలియజేస్తున్నారు.

# వైకాపాలో చేరిన ప్రముఖ ముస్లిం కుటుంబాలు




**డోన్, మార్చి 17, ప్రభాతవార్త :** డోన్ పట్టణంలో దశాబ్దాల తరబడి తెలుగుదేశంపార్టీ పల్లకీని మోసిన ప్రముఖ ముస్లిం కుటుంబాలు రాష్ట్ర ఆర్థికశాఖామంత్రి బుగ్గన రాజారెడ్డి సమక్షంలో ఆదివారం రాత్రి జరిగిన ఓ కార్యక్రమంలో వైకాపా తీర్థం పుచ్చుకున్నారు. దాదాపు 500కు పైగా ప్రముఖ ముస్లిం కుటుంబాలకు చెందిన పెద్దలంతా వైకాపా కండువాలను కప్పుకుని పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు పట్టణ ప్రముఖ మైనార్టీ నేత రహీంఖాన్ ఇంటి ఆవరణంలో పార్టీలో చేరుతున్న సందర్భంగా ఒక ఆత్మీయ సమావేశాన్ని ఏర్పాటుచేసి అక్కడికి మంత్రి బుగ్గనను ఆహ్వానించి వారంతా వైకాపా తీర్థం పుచ్చుకున్నారు. 18ఏళ్ళపాటు వరుసగా కర్నూలు డిసిసి అద్యక్షులుగా పనిచేసిన అబ్దుల్ రహిమాన్‌ఖాన్ కుటుంబానికి చెందిన వారి వారసులు రహీంఖాన్, ఫిరోజ్‌ఖాన్ తదితరులు గత కొనే ళ్లుగా కెయి వర్గంలో వుంటూ టిడిపి పార్టీలో కొనసాగుతున్నారు. వీరితోపాటు ప్రముఖ వ్యాపారవేత్త అయినటువంటి మైనార్టీ నేత అక్బర్ బాషా సైతం అదే పార్టీలో కొన్నేళ ృగా పనిచేస్తూ వచ్చారు. వీరి ఆద్వర్యంలో పట్టణానికి చెందిన ప్రముఖ కుటుంబాల సభ్యులు బుగ్గన సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా రహీంఖాన్ ఇంటి ఆవరణంలో ఉర్దూ అకాడమీ ఛైర్మన్ నదీం అద్యక్షతన జరిగిన సమావేశంలో మంత్రి బుగ్గన మాట్లాడారు. అభివృద్ధి, తన వ్యక్తిత్వాన్ని చేసి పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించడంపట్ల తనకెంతో ఆనందంగా వుందన్నారు. మైనార్టీ నాయకులు కూడా మాట్లాడుతూ డోన్ పట్టణ రూపురేఖలే మారిపోయాయని ఇది కేవలం బుగ్గనతోనే సాద్యమైందన్నారు. డోన్‌నుంచి ఎన్నికైనా ఎంతోమంది ప్రజాప్రతినిదులవద్ద తాము పనిచేసామని అయితే కేవలం షరవేగంగా ఐదేళ్ళలో ఇంతటి అభివృద్దిని చూడటంతోపాటు శాంతి భద్రతలపట్ల తమకెంతో నమ్మకం కల్గిందని చెప్పడం ఆనందాన్నించిందని మంత్రి అన్నారు. ఒక రాజకీయ నాయకుడిగా చేసిన సేవ ప్రజలకు ఇంతగా ఉపయోగపడుతుందంటే అంతకన్నా ఏం కావాలన్నారు. రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు తనతో కలసి నడిచేందుకు ముందుకు రావడం జీవితంలో మరిచిపోలేనిదని అన్నారు.

**రోజుకొకరు టిడిపి అభ్యర్థి మారుతున్నారు:** డోన్‌లో ఎన్నికల్లో నిల్చే ప్రత్యర్థి టిడిపి అభ్యర్థి రోజుకొకరు మారుతున్నారని బుగ్గన చలోక్తి విసిరారు. మరోవైపు మేమిద్దం ఒక్కటే అంటూ మరో ఇద్దరు ప్రేమించుకుంటున్నారు. ఈరోజు ఎన్నికలముందు ఒక్కటికాకుండా ఎప్పుడో ఇద్దరు ఒక్కటై ఉంటే ఎంతోమంద్రి అమాయకుల ప్రాణాలతోపాటు ఈ ప్రాంతంకూడా అంతో ఇంతో కింత అభివృద్ది చెందేదన్నారు. పైన మూడు పార్టీలు ఏకమైతే డోన్‌లో ఇద్దరు ఏకమైనామని వేదికలెక్కి చెప్తున్నారని అన్నారు. ఇదేం అభివృద్ది అని రోడ్లు, భవనాలు, పార్కులు, విద్యాలయాలు కడితే ఏంటనే ప్రతిపక్ష నాయకులు వుండటం ప్రజల దురదృష్టమన్నారు. కెయి, కోట్ల కుటుంబాలు కలవడమే అభివృద్ది అనుకుంటున్నారని ఇంతకన్నా ఘోరం ఏముంటుందని చెప్పారు. వయసులో అధికారంలో ఉన్నప్పుడే ఏమీ చేయలేదు, ఇప్పుడేమి చేస్తారని ప్రశ్నించారు. మీకు మంచి జరిగి వుంటేనే ఓటు వేయండని అడిగే దమ్మున్న నాయకుడిని ఒక్క జగన్‌ను మాత్రమే చూస్తున్నామన్నారు. కార్యక్రమంలో మైనార్టీ నాయకుల తోపాటు వైకాపా నాయకులు పోస్ట్ ప్రసాద్, దినేష్‌గౌడ్, మల్యాల శ్రీనివాసరెడ్డి, మల్లికార్జునరెడ్డి, సాదిక్ అహ్మద్, కాలేసా, సుభాన్, ఎంపిపి రాజశేఖర్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ సప్తశైల రాజేష , మీట్ కార్పోరేషన్ ఛైర్మన్ శ్రీరాములు, అడ్వకేట్ నాగభూషణంరెడ్డి, కమలాపురం బొబ్బల శివరామిరెడ్డి, బుగ్గన జయజంద్రారెడ్డి, పాల్గొన్నారు.

## తండ్రి వారసత్వంతో శబరి

### - 5ఏళ్ల అనుభవముతో పోచా

నవనందుల కోటలో డీ అంటే -డీ అంటున్న పోచా-శబరిలు





**నంద్యాల, మార్చి 18, ప్రభాతవార్తప్రతినిధి :** సార్వత్రిక ఎన్నికలకు నగరా మ్రోగడముతో నవనందుల కోటలో పార్లమెంటుకు 5ఏళ అనుభవముతో పోచా తిరగి తన అ ద ృ ష్టా న వ ఌ న ు పరీక్షించుకోవడానిక సిద్దం అవుతుండగా తన తాత, తండ్రి అనుభవవాలతో మొదటి సారిగా ఎన్నికల కధన రంగములోకిబైరెడి శబరి అడుగు పెట్టాబోతున్నారు. 2024సార్వత్రిక ఎన్నికల రధన రంగానికి నగార కూడా శనివారము సాయంత్రము చీఫ్ ఎన్నికల కమీషనరు రాజీవ్ కుమారుమ్రోగించారు.దీనితో ఎపిలో ఎని ్నకల వేడి అరంభము అయింది. అందులో బాగంగా సాక్షాత్తు బారత ప్రదానికి నరేంద్రమోడీ చిలకలూరు పేటలో ఎన్నికల ప్రచారమునకు శ్రీకారము చుట్టారు. అయితే నవనందులో కోట దేశ చరిత్రలో చాలా పేరున్న పార్లమెంటు ఇక్కడి నుండి నాటి స్వర్గ్గయ ప్రదాని పివినరసింహారావు, రెండు సార్లు ఇక ్కడి నుండి పోటీ చేశారు అలాగే రేనాటి గడ్డ అయిన సంజామలకు చెందిన పెడేకంటి వెంకటసుబ్బయ్య, ఇక్కడి నుండి పోటీ చేశారు అలాగే బారత మాజీ రాష్ట్రపత నీలం సంజవరెడ్డి కూడా ఇక్కడి నుండే పోటీ చేశారు అలాగే రాయజీమ అంతటా అయన పేరు తెలియిన వ్యకి లేరు అయనే భూమానాగిరెడ్డి అయన కూడ ఇక్కడి నుండి మూడు సార్లు పోటీ చేసి విజయం సాదించారు, అలాంటి పేరున్న నవనందుల కోట నుండి పోచా బ్రహ్మానందరెడ్డి రెండవ మారు వైసిపి నుండి పోటీ చేసి తన అదృష్టాన్ని పరీక్షించుకోబోతున్నారు. గతంలో ఇక్కడి నుండి 2019లో పోచా వైసిపి నుండి పోటీ చేసి జగన్ గాలిలో బారీ విజయం సాదించారు. అయితే నేడు టికెట్టు కోసం నానా తంటాలు పడాల్పి వచ్చింది.ఇక్కడి నుండి పలువురు పోటీ చేయడానికి ఉత్సాహము చూపుతున్నారంటు పోచాను చాలా కాంల ఇరకాటము పెట్టారు. ఇక్కడి నుండి సినిమా హస్య నటుడు అలీ అంటు కాదు, కడప కు చెందిన అంజాద్ బాష అంటు అలాటే నౌయాను అంటు ఇలాపలువురి పేర్లను చూపిస్తు పోచాను నానా కష్టాలు పెట్టారు. చివరకు పార్టి ఫండు ఇంతా ఇంతా అంటు ఫిక్స్ చేశారు ఓకానోక సమమంలో అంత ఇవ్వలేనంటు పోచా మొండికి వేవారనే వానద వినపించింది. అయితే ఎట్టకేలకు ఏమి బేరము కుదిరిందో తెలియదు కాని భూమి తన చుట్టు తాను తిరుగుతుందనే నానా నూడి ప్రకారము ఎన్నో ములుపులు తిప్పిప చివరకు పోచానే ఎంపిక చేశారు. దీనితో 2024 ఎన్నికల కధనరంగానికి సిద్ధమైనారుజ. అలాగే ప్రత ్యర్థి పార్టి అయిన తెలుగు దేశ టికెట్టు ఎవరేవరికో అంటు ప్రచారము సాగింది. మొదటిగా గతంలో పోటీ చేసిన మాండ్రకే అంటు ప్రచారము చేశారు.అనంతరముపలువురి పేర్లు వినిపించారు.ఇలాంటి తరుణంలో ఎవరు పోటీ చేయ్యరు నంద్యాల నాదే అంటు మాండ్ర పత్రికా ప్రకటన చేశారు కాని

గతంలో ఉమ్మడి కర్నూలు జిల్లా బైరెడ్డి అంటే తెలియని వారుండరు అయన నందికోట్కూరు నుండి ప్రాతినిద్యము వహించి తెలుగు దేశంలో ఒక వెలుగు వెలిగిన వ్యక్తి అలాంటి వ్యక్తి ఎపి విడిపోవడముతో తెలుగు దేశంకు దూరమైనారు.కొంత కాలం బిజేపిలో కొనసాగారు అనంతరము ప్రత్యేక పార్టి ఏర్పాటు నానా హంగామా చేశారు ఎట్టకేలకు మాతృపార్టి అయిన తెలుగు దేశంలో చేరాడానికి పూనుకున్నారు అయితే వివిద కారణాల వల్ల అయన అయన పార్టిలో చేరడము చాలా అలశ్యము కావడము జరిగింది.ఇలాంటి తరుణంలో అయన సంతానమైన శబరి బిజేపిలో ఉంటు ఉమ్మడి జిల్లాలో చాలా చురగ్గా ఉండేవారు దీనితో తన వారుసురాలని ఎలాగైనమాతృపార్టిలో చేర్చాలనే బైరెడ్డి లక్ష్యం ఎట్టకేలకు నేరవేరింది.గత శుక్రవారము తెలుగు దేశంపార్టి జాతీయ అద్యక్షులు నారాచంద్రబాబు నాయుడు సమక్షంలో తన కూమార్తె బైరెడి శబరిని పార్టిలో చేర్పించారు.దీనితో నవనందల కోట అయిన పార్లమెంటు సీటు పార్టి అమెకేటాయించనుంది అదికారికంగా ప్రకటించయక పోయి నూటిక నూరు శాతము నవనంద కోట పార్లమెంటు తెలుగుదేశం అభ్యర్థి బైరెడ్డి శబరిని ఒకే చేశారు ఈమె అయితే ఈజీగాపార్టి విజయం సాదిస్తుందని నమ్మకముతో ఈమెకు టికెట్టు కేటాయించనున్నారు.బైరెడి కుటుంబానికి నంద్యా పార్లమెంటులో నంద్యాల, శ్రీశైలం, నందికోట్కూరు, పాణ్యం, బనగానపల్లె పాత నియోజక వర్గమైన కోవెలకుంట్ల కూడా చాలా సత్ సంబందాలు ఉన్నాయి. ముఖ్యంగా కోవెలకుంట్ల అయితే శబరికి తాతగారి ఊరు కాబట్టి ఇక్కడి అమెకు చాలా బందుగనము కూడ ఉంది అలాగే పాణ్యంలో కల్లూరులో శబరికి ఓటు బ్యాంకు అదికముగా ఉంటుంది, అలాగే డోన్ అమె తండ్రితో పాటు పని చేసిన కెఈ కుటుంబము అలాగే కోట్ల కుటుంబానితో చాలా సంబందాలు ఉన్నాయి కాబట్టి శబరి గెలుపుకు డోఖా లేదనే దీమాలో పార్టి అద్యక్షులు బైరెడ్డి శబిరివైపు మొగ్గు చూపాలరని వాదన ఉంది. మొత్త్ం మీద 2024 నవనందుల కోట కోసం తెలుగు దేశం పార్టి పోచాకు దీటుగా బైరెడ్డి శబరిని దించుతున్నారు.

## మళ్ళీ దర్మారం...గరం..గరం...

: డోన్ టిడిపిలో ఏమాత్రం తగ్గని దర్మారం హీట్
: ప్యాపిలి మండలంలో విస్తృతసమావేశాలకు శ్రీకారం
: జనంతో మమేకమవుతూ మళ్ళీ స్పీడందుకున్న దర్మారం
: ఒకేరోజు 6పల్లెల్లో నిర్వహించిన కార్యకర్తల సమావేశం
: పలుచోట్ల బాదితులకు ఆర్థికసహాయం సైతం పంపిణీ
: దర్మారం పర్యటనలు, సమావేశాలు దేనికి సంకేతం...?



**డోన్, మార్చి 17, ప్రభాతవార్త :** గత వారంరోజులుగా స్తబ్దతగా ఉన్న డోన్ తెలుగుదేశం పార్టీలో మళ్ళీ హీటెక్కింది. పార్టీ అధినేత చంద్రబాబునాయుడు పునరాలోచన చేయాలంటూ డోన్‌లో రోడ్‌షో ద్వారా తన సత్తాను చాటిన అనంతరం కొన్నిరోజులుగా సైలెంట్ అయ్యారు. అధిష్టానం చంద్రబాబునాయుడి నుంచి బుజ్జగింపుల పర్వం చేయడంతో ఇన్నిరోజులు స్తబ్దతగా ఉండిపోయారు. దీంతో అందరి ఆలోచినలు కూడా సుబ్బారెడ్డి నిర్ణయం ఏమైందంటూ వాకాబు చేయడంతో రాజకీయ చర్చల్లో ప్రధాన అంశమైంది. అధిష్టాణం తలొగ్గినప్పటికి స్తానికంగా ఉన్న టిడిపి పార్టీ నాయకులు శ్రేణులనుంచి దర్మారం పట్ల సానుకూలతకంటే ప్రతికూలతనే వ్యక్తమవుతుందని వస్తున్న విమర్శలతో ఒక్కసారిగా దర్మారం నిర్ణయంలో మళ్ళీ ప్రకంపనలు రేగాయి. తన నిర్ణయాన్ని ఎటూ రోడ్‌షో సందర్భంగా ప్రకటించిన నేపథ్యంలో మరొక్కసారి తన నిర్ణయాన్ని చెప్పాల్సిన అవసరం లేదంటూ ఏకంగా తన సత్తాను చాటుకునేందుకు ఏకంగా విస్తృతపర్యటనలకే శ్రీకారం చుట్టారు. అందులో బాగంగానే ఆదివారం నియోజకవర్గంలోని ప్యాపిలి మండలంలో దర్మారం సుబ్బారెడ్డి చేసిన సుడిగాలి పర్యటన టిడిపి శ్రేణుల్లో అలజడితోపాటు ఒకింత ఆశ్చర్యాన్ని కల్గించింది. స్తబ్దతగా ఉండిపోతాడని బావించిన దర్మారం మళ్ళీ గరం..గరం..అంటూ ఏకంగా జనంలోకి మమేకమవుతూ కార్యకర్తలు, గ్రామ నాయకులతో ప్రత్యేక సమావేశాలను నిర్వహించడంతో డోన్ టిడిపిలో పొలిటికల్ హీట్ తారాస్థాయికి చేరింది. ఏకంగా పలుచోట్ల బాదితులకు సైతం ఆర్థిక సహాయాన్నికూడా అందిస్తూ తన పర్యటనను కొనసాగించడంతో ఆయన దేనికోసం ఈ కొత్తఎత్తుగడ అంటూ టిడిపి శ్రేణులు మల్లగుల్లాలు పడుతున్నాయి.

సుబ్బారెడ్డి పర్యటన... దేనికి సంకేతం...?

ఇన్నిరోజులు వేచిచూసిన దర్మారం ఒక్కసారిగా సుడిగాలి పర్యటనతో ప్యాపిలి మండలంలోని బావిపల్లి, చంద్రపల్లి, ఉశేనాపురం, రాచర్ల, బూరుగుల, సీతమ్మతాండ తదితర గ్రామాల్లో ఒకే రోజు ఉదయం నుంచి పొద్దుపోయేదాకా పర్యటన చేస్తూ కార్యకర్తలు, నాయకులతో మమేకమవడంతోపాటు ప్రత్యేకంగా సమావేశాలను సైతం నిర్వహించారు. మాజీ ఎంపిపి ఆర్‌యి రాఘవేంద్రతో కలిసి ఆయన ఈ సమావేశాలను నిర్వహించారు. గత కొద్దిరోజుల క్రితం మృతిచెందిన టిడిపి శ్రేణుల కుటుంబాలను పరామర్శించే ఉద్దేశ్యంతో చేపట్టిన పర్యటన అంటూ పైపైకి చెప్పినప్పటికి లోలోపల లోతైన నిర్ణయంతోనే తాను ఈ పర్యటనను చేపట్టినట్లుగా దర్మారం వర్గీయులనుంచి అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఎన్నికల షెడ్యూల్ వచ్చినప్పటికి అధిష్టానం తలొగ్గినప్పటికి స్థానిక నేతలనుంచి ప్రతికూలత ఎదురుకావడంతో ఒక కఠినమైన నిర్ణయాన్ని తీసుకునే దర్మారం తన పర్యటనలను ఖరారుచేసారన్న అభిప్రాయం ఆయన వర్గీయులనుంచి వినబడుతోంది. దర్మారం జనంతో మమేకమవుతూ కార్యకర్తలతో జరుపుతున్న సమావేశాలు టిడిపిలోనే కాకుండా సామాన్య ప్రజానీకంలోనూ తీవ్రచర్చకు దారితీస్తుండగా ఆ పార్టీలో మాత్రం దర్మారంతో మరింత హీట్ పెరిగిపోతోంది. తన వ్యక్తిగత సత్తాఏమిటో, జనం పట్ల టిడిపి ప్రస్తుత నేతలకు ఉన్న బలమేంటో తేల్చుకోవాలన్న కసితోనే దర్మారం ఉన్నట్లుగా వినికిడి. ఏది ఏమైనప్పటికి డోన్ టిడిపి పరిస్థితి మాత్రం దర్మారం, కోట్ల, కెయి వర్గీయుల మధ్య మూడు ముక్కలాటలాగా ఏర్పడింది. కలిసిపోతారా...విడిపోతారా అన్నది ఎన్నికలకు ముందే తేలనుందనడంలో సందేహం లేదు. దర్మారం వెంట మాజీ ఎంపిపి ఆర్‌యి రాఘవేంద్రతోపాటు పార్టీ మండల కార్యదర్శి మెట్టుపల్లి సుదర్శన్, యాపదిన్నె సర్పంచ్ రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఉమ్మడి కర్నూలు జిల్లాలో నాడు రాజకీయ ప్రత్యర్థులు

### - నేడు ఒకే పార్టీ నుంచి ఎన్నికల బరిలో నాలుగు కుటుంబాలు

**బేతంచెర్ల, మార్చి17, ప్రభాతవార్త:** ఉమ్మడి కర్నూలు జిల్లాలో పేరేన్నికైన రాజకీయ ప్రత్యర్థి కుటుంబాలైన కోట్ల, కెఇ, బైరెడ్డి, గౌరు కుటుంబాలు ఎన్నో ఏళ్లుగా రాజకీయపరంగా ప్రత్యర్థులుగా కొనసాగుతూ వచ్చారు. 2024 ఎన్నికల బరిలో ఒకే పార్టీ నుంచి ఆ నాలుగు కుటుంబాలు కలిసిమెలసి పోటీ చేయడం కొందరు శుభసూచికమని భావించినా మరికొందరు వారి రాజకీయ ఎత్తుగడల్లో ఎంత మంది బలయ్యారోనన్న వాదనలు లేకపోలేదు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో డోన్, కర్నూలు పార్లమెంట్ స్థానాల్లో ఎప్పుడు కెఇ, కోట్ల కుటుంబాలు చేరొక రాజకీయ పార్టీ నుండి పోటీ చేస్తూ దశాబ్ధాల కాలం పాటు రాజకీయ ప్రత్యర్థులుగా కొనసాగుతూ వచ్చారు. అలాగే బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, గౌరు వెంకటరెడ్డికి మధ్య ఫ్యాక్షనిజం సైతం నడిచిందని వాదనలు ఉన్నాయి. దీంతో రాజకీయ ప్రత్యర్థులుగా చాలా కాలంగా కొనసాగుతూ వచ్చారు. అయితే కాలానుగుణంగా కార్యకర్తలు, నాయకులల్లో అవగాహన పెరగడమో లేక రాజకీయాల్లో ప్రత్యర్థులంటూ ఉండరు అందరు శత్రువులే అందరు మిత్రులే అన్న సామెత గుర్తొంచ్చిందో ఏమోకాని ఈసారి ఎన్నికల బరిలో కోట్ల జయసూర్య ప్రకాష్‌రెడ్డి సీటు నుండి మొదలుకుని ఎన్నికలు అయిపోయేంతవరకు మీ విజయం కోసం పనిచేస్తామని కెఇ కుటుంబీకులు కలిసి రావడం వేదికల పైన సైతం రెండు వర్గాలు కలిసి పనిచేసి అఖండ విజయాన్ని కట్టబెట్టాలని పిలుపునివ్వడం తెలిసిన విషయమే. ఒకనొకప్పుడు తామున్న పార్టీలో ఏదైనా విభేదాలు వస్తే మరో వర్గం అధికారం ఉన్న పార్టీ వైపు చూస్తున్నారన్న సమాచారం అంది అందకముందే అడ్డుకునేందుకు తీవ్ర యత్నాలు చేసిన సంఘటనలు లేకపోలేదు. ఏది ఏమైనా అధినేతలు పొరపాటున ప్రత్యర్థి వర్గానికి చోటు ఇస్తే మరో వర్గం ఉన్న పార్టీని వదిలి ప్రత్యర్థి పార్టీలో చేరుతూ రాజకీయ ప్రత్యర్థులుగా కొనసాగిన ఆ కుటుంబాలు డోన్‌లో కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డి గెలుపు కోసం తీవ్రంగా యత్నిస్తుండడం చర్చనీయాంశంగా మారింది. ఇదిలా ఉండగా పాణ్యం నుండి గౌరు వెంకటరెడ్డి సతీమణి గౌరు చరితారెడ్డి ఎమ్మెల్యేగా పోటీచేసి గతంలో ఓడిపోగా మరోమారు అవకాశం వస్తుందని తెలిసిన రోజుల్లోనే బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి పార్టీలో చేరితే గౌరు వర్గం టీడీపీని వదిలి వెలుతుందని అప్పట్లో తీవ్ర చర్చ కొనసాగింది. బైరెడ్డి టీడీపీలో చేరడాన్ని గౌరు కుటుంబీకులే అడ్డుకుంటున్నారని వదంతులు నాడు ఉమ్మడి జిల్లాల్లో షికార్లు చేశాయి. అయితే ఎవరు ఎలాంటి సర్దుబాట్లు చేశారోగాని ఎట్టకేలకు గౌరు చరితారెడ్డి పేరును టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించిన కొన్ని రోజులకే బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి కుమార్తె బైరెడ్డి శబరి, గౌరు కుటుంబీలకులు, ఇతర ఎమ్మెల్యేల అభ్యర్థుల సమక్షంలోనే చంద్రబాబు చేత టీడీపీ కండువా కప్పుకుంది. దీంతో బైరెడ్డి శబరికి నంద్యాల పార్లమెంట్ టీడీపీ టిక్కెట్ ఖరారైందని పలువురు భావిస్తున్నారు. ఇన్ని ఏళ్లుగా రాజకీయ ప్రత్యర్థులుగా కొనసాగిన ఈ నాలుగు కుటుంబాలు ఒకే పార్టీ నుంచి పోటీచేసి ఒకరి విజయం కోసం మరొకరు ప్రయత్నిస్తామని ప్రకటించడం పట్ల కొంత అనుమానాలు ఉన్నప్పటికి ఒకరి విజయం మరొకరి భవిష్యత్తు పై ఆధారపడి ఉందని దీని కోసం ఒకరికొకరు వందశాతం సహకరించుకుంటారని పలువురు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. నాడు దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మరో ఫ్యాక్షన్ గ్రామ రాజకీయ ప్రత్యర్థులైన బిజ్జం, కాటసాని కుటుంబాలను రాజీ చేయడంతో వారు ప్రాతినిధ్యం వహించే ప్రాంతాల్లో కొంత ఫ్యాక్షన్ సద్దుమణగడమే కాకుండా బిజ్జం వర్గం పూర్తిగా రాజకీయాలకే దూరమైంది. మరోమారు 2024లో రాజకీయ ప్రత్యర్థులైన ఈ కుటుంబాలు ఒకే పార్టీ పై పోటీ చేయడం పట్ల పలువురు మంచి పరిణామమేనని చెబుతున్నప్పటికి ఇది ప్రజా చైతన్యమా, ఓటర్ చైతన్యమా అన్నది వేచి చూడాల్సిందే. అలాగే మరో రాజకీయ ప్రత్యర్థులైన భూమా, గంగుల కుటుంబాలు కూడా రాజకీయ ప్రత్యర్థిత్వాన్ని వదిలి వస్తే ఉమ్మడి జిల్లాలో సమూలంగా రాజకీయ ప్రత్యర్థిత్వ ఫ్యాక్షన్ రాజకీయాలు పూర్తిగా కనుమరుగైనట్లవుతుందని ఇది కూడా భవిష్యత్తులో జరగాలని పలువురు ఆశాభావం వ్యక్తం చేశారు.